# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

మంగళవారం 11 జూలై 2023


## ట్రాక్టర్ బోల్తా... తల్లీబిడ్డ దుర్మరణం



మైదుకూరు జులై 10, ప్రభాతవార్త

మైదుకూరు మున్సిపాలిటీ పరిధి లోని శెట్టివారిపల్లి చెరువులో ట్రాక్టర్ బోల్తా పడి ట్రాక్టర్‌లో ప్రయాణిస్తున్న తల్లి, బిడ్డ మృతి చెందారు. వివరాల ల్లోనికి వెలితే శెట్టివారిపల్లి గ్రామానికి చెందిన దుత్తలూరు లక్షు మయ్య, భార్య పీరాణ్ బి (29) కుమారుడు సాదిక్ (11) సోమవారం ముక్కొం డ వద్ద గల జగనన్న కాలనీ మైదుకూరు నందు సెంట్రింగ్ పని ముగించుకొని తిరిగి ఇంటికి వస్తున్న తరుణంలో శెట్టివారిపల్లి చెరువు కట్ట మీదకు ట్రాక్టర్ రాగానే ఒక్కసారిగా స్టీరింగ్ ఊడి పోవడంతో ట్రాక్టర్ అదుపు తప్పి చెరువులో పడటంతో తల్లి, బిడ్డ మరణించారు. ఒకే కుటుం బంలో తల్లి, బిడ్డ దుర్మరణం చెందడంతో గ్రామంలో విషాద ఛాయ లు నెల కొన్నాయి. మృతి చెందిన వారిని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు.

## ప్రకృతి వ్యవసాయంలో దళితులకు పెద్దపీట : పంజం సుకుమార్‌రెడ్డి

రైల్వేకోడూరు రూరల్, జులై 10 ప్రభాతవార్త



ప్రకృతి వ్యవసాయంలో శిక్షణ పొందినవారికి సర్టిఫికెట్లను అందజేస్తున్న పంజం, మడగలం తదితరులు

రైల్వేకోడూరు నియోజకవర్గంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న వారికి శిక్షణ అనంతరం పత్రాలను అందజేస్తున్నామని అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం గత వారం రోజుల నుండి పట్టణంలోని డాల్ఫిన్‌డేల్ పాఠశాల లో వారం రోజులుగా ప్రకృతి వ్యవసాయంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని రాష్ట్రంలోని దళితులు వ్యవసాయ రంగంలో వ్యవస్థాపకులుగా ఎదగాలని ముఖ్యమంత్రి ఆశయమని పంజం సుకుమార్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ఎస్సి వెల్ఫేర్ కోఆపరేటివ్ సభ్యులు మడగలం శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయంలో దళితులు భాగస్వాములుగా ఎదగాలని, అగ్రీ ఎంటర్ ప్రన్యూషిప్ ప్రోగ్రాం ద్వారా పిఎన్‌జె స్కీమ్ ద్వారా తాడేపల్లె హెడ్‌క్వార్టర్ నందు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారని సంబంధిత దళితులు ఈ పథకాని న సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, సర్పంచ్‌లు దార్ల చంద్రశేఖర్, సూరి, వైసిపికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన సీఎం వై.ఎస్.జగన్

### - రూ.872 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### - అమృత్ 2.0 పథకం ద్వారా కడప నగరానికి శాశ్వత మంచినీటి సరఫరా..





కడప కార్పొరేషన్, జులై 10, ప్రభాతవార్త:

జిల్లాతో పాటు కడప నగర అభివృద్ధికి జగన్ సర్కార్ శ్రీకారం చుట్టింది. రూ.872 కోట్లతో అభివృద్ధి పనులను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మూడు రోజుల కడప జిల్లా పర్యటనలో భాగంగా 3వ రోజు సోమవారం హెలీకాప్టర్‌లో కడప నగరంలో పర్యటించారు. కడప నగరవాసులకు అభివాదం చేశారు. ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా, మంత్రి ఆదిమూలపు సురేష్, ఎంపీ అవినాష్‌రెడ్డి, మేయర్ సురేష్‌బాబులతో కలిసి రూ.5.61 కోట్లతో నిర్మించిన రాజీవ్ మార్గ్ రోడ్డు, రూ.1.37 కోట్లతో అభివృద్ధి చేసిన రాజీవ్ పార్క్‌ను ప్రారంభించి పరిశీలించారు. కార్పొరేటర్లను పేరు పేరునా ఆప్యాయంగా పలకరించారు. వారి నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం బుగ్గవంకపై ఫుట్ ఓవర్ బ్రిడ్జీలు రూ.20 కోట్ల నిర్మాణ పనులకు, రూ.69.20 కోట్లతో మేజర్ స్ట్రోర్మ్ వాటర్ డ్రైన్ సిస్టంలకు శంకుస్థాపన చేశారు. రూ.31.17 కోట్లతో నూతన మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ భవన నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. రూ.15 కోట్లతో అమృత్ పథకం కింద పుట్లంపల్లి చెరువు అభివృద్ధి, సుందరీకరణ, రూ.106.44 కోట్లతో కడప మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వీకర్ సెక్షన్ హౌసింగ్ కాలనీ నందు నీటి సరఫరా పనులకు సంబంధించి, రూ.572.76 కోట్లతో అమృత్ పథకం కింద ఎస్‌పీవీబీఆర్ నుంచి కడప కార్పొరేషన్‌కు మంచినీటి సరఫరా అభివృద్ధి పనులకు సంబంధించి, రూ.50.22 కోట్లతో మురుగు నీరు మరియు సెప్టెడ్ మేనేజ్‌మెంట్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శిలాఫలకాలను ఆయన ఆవిష్కరించారు. సీఎం కడప నగరంలో మొత్తం రూ.871.77 కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, మేడా మల్లికార్జునరెడ్డి, డా.సుధా, జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, చీఫ్ సెక్రటరీ జోహార్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయరామరాజు, జిల్లా ఎస్పీ అన్బురాజన్, కార్పొరేషన్ కమిషనర్ సూర్యసాయి ప్రవీణ్‌చంద్, జిల్లా అదికారులు, కార్పొరేటర్లు, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌సిడిసిడి సర్వే లక్ష్యాన్ని సాధించాలి

### జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్

రాయచోటి, జులై 10 ప్రభాతవార్త :



ఎన్.సి.డి.సి.డి. సర్వే లక్ష్యాన్ని శతశాతం సాధించాలని అధికారులను జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ ఆదేశించారు. సోమవారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారులు, జిల్లాలోని పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఎమ్ ఎల్ హెచ్ పిలు, ఏఎన్ ఎమ్ లతో అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఫర్మ న్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ.....అన్నమయ్య జిల్లా ఎన్ సి డిసిడి సర్వేలో 83 శాతం మాత్రమే లక్ష్యం సాధించామని శతశాతం లక్ష్య సాధనగా పని చేయాలని ఆదేశించారు. గతవారంతో పోల్చి చూస్తే ఈ వారం ఐదు శాతం మాత్ర మే పురోగతి ఉందన్నారు. ఇలాంటి ప్రగతి కాకుండా వంద శాతం లక్ష్యం చేరుకునేలా పనిచేయాలని వైద్యాధికారులు ఏఎన్ఎమ్‌ల వారీగా సమీక్షలు నిర్వహించాలన్నారు. త క్కువ పెర్ఫార్మెన్స్ ఉన్న మదనపల్లి అర్బన్ యు.పి.హెచ్.సి, రాయవరం తరిగొండ, నందలూరు, చిట్వేల్ వైద్యు లతో కారణాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఫ్యా మిలీ డాక్టర్ కాన్సెప్ట్‌లో బి పి, షుగర్ జబ్బుల అనుమానిత కేసుల స్క్రీనింగ్ పెండింగ్ ఉన్న పి.హెచ్.సి ల వైద్యులు ను సమీక్ష చేశారు. వీలైనంత తొందరగా స్క్రీనింగ్ పూర్తి చేది చికిత్స అందించాలని ఆదేశించారు. రక్తహీనత, హెచ్ బి టెస్టింగ్స్, కంటి వెలుగు కార్యక్రమంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. కాన్పులు జరగకుండా ఉన్న పిహెచ్ సిలైన మెడికుర్తి, తరిగొండ, కురబలకోట వైద్యాధికారులులను కాన్పులు పి.హెచ్.సి లో చేసేలా ప్రణాళికలు రూపొందించి కాన్పులు చేయాలన్నారు. మాతృ,శిశు మరణాలు జరగ కుండా ముందస్తు అనుభవం దృష్టిలో ఉంచుకుని ప్రణాళి కలు చేపట్టాలన్నారు.

# అస్తవ్యస్థంగా 13వ వార్డులో రహదారులు

### గుంతలమయంగా మారిన రహదారులు - సీసీ రోడ్డు ఏర్పాటుచేయాలని ప్రజల వినతి

బద్వేలు అర్బన్, జూలై 10 ప్రభాతవార్త :



అద్వాన్నంగా 12, 13 వార్డులలోని రహదారులు.

మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో ఏ వీధిలో చూసినా రహదారులు గుంతలమయంగా మారి ఆ రహదారిలో ద్విచక్ర వాహనాలు, వృద్ధులు, చిన్నారులు నడవాలంటే అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కోవలసిన పరిస్థితి ఏర్పడింది. గత మున్సిపల్ ఎన్నికల్లో నాయకులు 13వ వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేస్తాం, వార్డును అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని చెప్పిన నాయకులు ఎన్నికలు ముగిసిన తరువాత వార్డులో అభివృద్ధి చేయడంలో నిర్లక్ష్యం వహించారంటూ వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా 13వ వార్డు శివా నగర్ పరిధిలో నిరంతరం రద్దీగా వాహనాలు తిరుగుతూ ఉంటాయని, సిద్దవటం రోడ్ నుండి నెల్లూరు రోడ్ వరకూ అదే రహదారిలో వాహనాలు వెళుతుంటాయని, అయితే ప్రతి రోజూ గుంతలమయంగా మారిన రహదారిలో ప్రయాణం చేయాలంటే పలువురు వాహనదారులు అనేక ఇబ్బందులకు గురికావలసిన పరిస్థితి ఏర్పడిందని వార్డు ప్రజలు ఆవేదనకు గురవుతున్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రూ.130 కోట్లు ప్రత్యేక నిధులు మంజూరయ్యాయని, అయితే కొన్ని వార్డులలో సీసీ రోడ్లను ఏర్పాటు చేశారని, 13వ వార్డులో మాత్రం ఏ ఒక్క వీధిలో కూడా సీసీ రోడ్లు వేయకపోవడం బాధాకరం అన్నారు. ముఖ్యంగా వర్షాలు వచ్చినపుడు రోడ్లపైన నీళ్లు ఎక్కడ పడితే అక్కడ స్తంభించడంతో వాహనాలు తిరిగేటపుడు గుంతలు కనపడక అనేక వాహనాలు కింద పడిన సంఘటనలు కూడా 13వ వార్డులో నెలకొన్న సంఘటనలు ఉన్నాయని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా నాయకులు గానీ, అధికారులు గానీ స్పందించి 13వ వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలను ఏర్పాటు (మిగతా IV వ పేజీలో)

## పేరుకే మార్కెట్ యార్డు గోడౌన్..

# నిలిచిపోయిన నిర్మాణం

పోరుమామిళ్ళ రూరల్, జూలై 10 ప్రభాతవార్త :



కడప జిల్లా పోరుమామిళ్ల మండలంలోని పులివీడు గ్రామ సమీపంలో నూతనంగా వ్యవసాయ మార్కెట్ గోడౌన్ నిర్మాణం కొరకు 2 కోట్ల 50 లక్షలు రూపాయలు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది. కానీ పనులు మాత్రం మొదలుపెట్టిన కొత్తలో అతివేగంగా పనులు మొదలుపెట్టి పనిని ప్రారంభించారు. కానీ ఈ మధ్యకాలంలో పూర్తిస్థాయిలో నిర్మాణ పనులు ఆగిపోయి ఉన్నాయి. బిల్లులు రాక గోడౌన్ పనులే ఆగిపోతే ఎటువంటి నిధులు లేని ప్రహరీ గోడను కూడా నిర్మించి నిలిపివేశారు. పనులు ఆగిపోవడానికి కారణం ప్రభుత్వం బిల్లులు ఇవ్వకపోవడంతో కాంట్రాక్టర్లు అప్పులు తెచ్చి లబోదిబోమంటున్నారు. అనే విమర్శలు బహిరంగంగా వినపడుతున్నాయి. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి పేరుకే శంకుస్థాపనలు, నిర్మాణ పనులు మొదలుపెట్టడమే తప్ప పూర్తి చేసిన పాపాన పోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ ప్రభుత్వంలో ఏ పనులు చేయాలన్నా కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని పనులు చేయడానికి వచ్చిన కాంట్రాక్టర్లకు పెట్టుబడులు పెట్టినప్పటికీ ఒక్క రూపాయి కూడా డబ్బులు విడుదల కావడం లేదని కాంట్రాక్టర్లు విలవిలలాడుతున్నారు. మార్కెట్ యార్డ్ గోడం పనులు ఈ విధంగా నిలిచిపోతే ఈ మధ్యకాలంలో ముందస్తు ఎన్నికలు ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయి.. వైసీపీ ప్రభుత్వం పూర్తి చేయలేదు కాబట్టి టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మొట్టమొదటగా మార్కెట్ యాడ్ ను పూర్తి చేస్తామని టిడిపి నేతలు దగ్గర నుండి కూడా బహిరంగంగా వినపడుతున్నాయి. దీన్ని బట్టి చూస్తే మార్కెట్ యార్డ్ పనులు పూర్తిస్థాయిలో నిలిచిపోయి కాంట్రాక్టర్లు గుండు కొట్టించుకోవాల్సిన పరిస్థితి వచ్చే విధంగా కనబడుతుందని కొందరు విశ్లేషకుల నుండి వినపడుతున్నాయి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి మార్కెట్ యాడ్ పనులను పూర్తి చేసేందుకు నిధులు విడుదల చేయాలని కాంట్రాక్టర్లు కోరుతున్నారు.

## కొప్పర్తి ఇండస్ట్రియల్ పార్కులో

# పలు పరిశ్రమలు ప్రారంభం మరికొన్నిటికి శంఖుస్థానలు

### అల్డిక్సన్ నూతన యూనిట్ ప్రారంభం

### టెక్నోడోమ్, పర్చువల్ మేజ్, ఛానల్‌ప్లే ప్రైవెట్ లిమిటెడ్ సంస్థ శంఖుస్థాపన

### ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి





కడప కార్పొరేషన్, జూలై 10 ప్రభాతవార్త :

వైఎస్ఆర్ కడప జిల్లాలోని కొప్పర్తి మెగా ఇండ స్ట్రియల్ పార్కు కేంద్రంగా పారిశ్రామిక రంగం పరుగులు పెడుతోంది. సోమవారం ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి కొప్పర్తి మెగా ఇండస్ట్రియల్ పార్కు నందు అల్డిక్సన్ యూనిట్‌ను ప్రారంభించారు. అలాగే టక్నోడోమ్, పర్చువల్ మేజ్ సంస్థలకు శంఖుస్థాన చేశారు. 2007 నుంచి పర్చువల్ మ్యాప్ ఆధారిత సాఫ్ట్‌వేర్ సొల్యుషన్స్‌ను అభివృద్ధి చేస్తున్న పర్చువల్ మేజ్ సాఫ్టేన్ ప్రైవేట్ లిమిటెడ్ కొప్పర్తిలో వైఎస్ ఆర్ ఈఎంసిలో తమ ఉత్పత్తులను ప్రారంభించేందుకు ముందుకు వచ్చింది అందులో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాలకు వాడే బ్యాటరీలు, జిపిఎస్ ట్రాకర్, స్మార్ట్ పిసిబీ వంటి అధునాతన డివైస్ పరికరాలను ఉత్పత్తి చేసే యూనిట్ స్థాపన రూ. 7,110 కోట్ల పెట్టుబడితో 7,210 ఎకరాల్లో యూనిట్‌కు ముఖ్యమంత్రి శంఖుస్థాపన చేశారు. ఈ పరిశ్రమ ఏర్పాటుతో సుమారు 1,350 మందికిపైగా ఉద్యగ అవకాశాలు అందనున్నాయి. అనంతరం అరబ్ దేశాల్లో అత్యంత ప్రాచుర్యం పొందిన ఎలిస్టా కంపెనీకి అనుబంధంగా అభివృద్ధి చెందుతున్న టెక్నోడోమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కన్సుమర్ ఎలక్ట్రానిక్ కంపెనీ వైఎస్ఆర్ ఈఎంసిలో రూ. 52 కోట్ల పెట్టుబడితో ఉత్పత్తుల యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు శంకుస్థాపన చేశారు. ఆల్ డిక్సన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ 286.11 ఎకరాల విస్తీర్ణంతో ఎపి ఐఐసి వైఎస్ఆర్ ఇఎంసిఇ ఫేస్-1లో భాగంగా ఎలక్ట్రానిక్ పరికరాలను ఉత్పత్తి చేసే ఉద్దేశ్యంతో రూ. 127 కోట్ల పెట్టు బడితో సీసి కెమెరాలు, డిజిటల్ వీడియో రికార్డర్లు మెదలైన ఎలక్ట్రానిక్ ఉత్పత్తులను తయారు చేస్తుందని ఇందులో 18 00 మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ముందుకు సాగుతోందన్నారు. అనంతనం ఛానల్‌ప్లే ప్రైవే టు లిమిటెడ్ సంస్థ 100 కోట్ల పెట్టుబడితో ప్రారంభించ నున్న సంస్థకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి శం ఖుస్థాన చేశారు. ఇవే కాక మరిన్ని సంస్థలను ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆదిమూల పు సురేష్, మైనార్టీ శాఖామంత్రి అంజాద్ బాష, ఎం.పి. అవినాష్ రెడ్డి, చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయ్ రామరాజు, జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, ఎస్పీ అన్బురాజన్, ట్రైనీ కలెక్టర్ రాహుల్ మీనా, వివిధ కంపెనీల

## ప్రజల సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష కార్యక్రమం : ఎమ్మెల్యే మేడా

రాజంపేట అర్బన్, జులై 10 ప్రభాతవార్త



ప్రజలు వివిధ సర్టిపికెట్ల కోసం రేషన్‌కార్డులో మార్పులు చేర్పుల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడకూడదనే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మున్సిపాలిటి పరిధిలోని రెడ్డివారివీధి, రామ్‌నగర్ సచివాలయాల పరిధిలో 539 మందికి వివిధ రకాల సర్టిఫికెట్లను పంపిణీ చేసే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 4 ఏళ్లలో ఎన్నో సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని అది ఏ మేరకు ప్రజలకు అందుతున్నాయి? ఇంకా సమస్యలు ఏమైనా ఉన్నాయా? సంక్షేమ పథకాలు అందడంలో ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా? తెలుసుకునేందుకే జగనన్న సురక్ష ఖార్యక్రమం ద్వారా ప్రయత్నిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.జనార్ధన్‌రెడ్డి, తహశిల్దారు ఎంవి సుబ్రమణ్యంరెడ్డి, వైఎస్ఆర్‌సిపి నాయ కులు పోలా రమణారెడ్డి, విష్ణువర్ధన్‌నాయక్, తంబా సుబ్ర మణ్యం, న్యామతుల్లా, వడ్డె రమణ, ఉమామహేశ్వర్‌రెడ్డి, వడ్డె శ్రీను

# బస్సు యాత్రను విజయవంతం చేయండి

### మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి

రాయచోటి, జూలై 10 ప్రభాతవార్త :

రాయచోటి నియోజకవర్గం లో భవిష్యత్తు గ్యారెంటీ బస్సు యాత్రలో కార్యకర్తలు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని రాయచోటి నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి, అలాగే తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, టిటిడి పాలకమండలి మాజీ సభ్యుడు సుగవాసి ప్రసాద్ బాబులు నియోజకవర్గంలోని కార్యకర్తలకు హాజరుకావాలని బస్సు యాత్ర విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సంబేపల్లి మండలం గుట్టపల్లి వద్ద రాయచోటి నియోజకవర్గం లోకి బస్సు యాత్ర ఉదయం పదిన్నర గంటలకు ప్రవేశిస్తుందని మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి తెలిపారు. అక్కడ నుంచి దేవపట్లలో కార్నర్ మీటింగ్ ఉంటుందని అనంతరం నల్ల గంగమ్మ దేవస్థానం నందు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నారాయణరెడ్డి పల్లె జగనన్న కాలనీ సెల్ఫీ పాయింట్ ఉంటుందని అనంతరం రాయచోటి రాజధాని కళ్యాణ మండపంలో భోజన ఇరామం ఉంటుందన్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ముస్లిం మైనార్టీ నాయకులతో కార్యకర్తలతో సమీక్షా సమావేశం ఉంటుందని రమేష్ కుమార్ రెడ్డి తెలిపారు. రాయచోటి పట్టణం సుండుపల్లె రోడ్డులోని టిడ్కో ఇళ్లను సెల్ఫీ పాయింట్ ఉంటుందన్నారు. అనంతరం రాయచోటి పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను సెల్ఫీ పాయింట్ ఉంటుందన్నారు సాయంత్రం నాలుగు గంటలకు చెన్న ముక్క పల్లె వద్ద రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. రాత్రికి నారాయణ కళ్యాణ మండపంలో బస చేయడం జరుగుతుందని ఆర్ రమేష్ కుమార్ రెడ్డి తెలిపారు.

## అన్ని రైళ్లు పీలేరు స్టేషన్‌లో నిలుపుదల



స్టేషన్ సూపరిం టెండెంట్ వెంకట సుబ్బారావు

పీలేరు, జూలై 10 ప్రభాతవార్తః

కొత్తగా పీలేరు స్టేషన్‌లో ఆరు ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిలుపుదలకు ఉత్తర్వులు అందినట్లు పీలేరు స్టేషన్ సూపరింటెండెంట్ వెంకట సుబ్బారావు సోమవారం స్థానిక విలేకరులకు తెలిపారు. స్టేషన్‌లో 6 ఎక్స్‌ప్రెస రైళ్లు వివరాలు దర్మవర ం ఎక్స్‌ప్రెస్ ట్రైన్ నెంబరు07095 సోమ,మ ంగళ, గురు, శనివారం) ధర్మవరం వెళ్లేందుకు పీలేరుకు 5.03గంటలకు వస్తుంది. మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్ ట్రైన్ నెంబరు07096 సోమ,మంగళ, గురు, శనివారం) పీలేరుకు సాయంత్రం 18.14 గంటలుకు వస్తుంది. నాగర్‌కోయిల్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ 16339 బుధ,గురు, శుక్ర, ఆదివారం) మధురై వెళ్లేందుకు పీలేరుకు 15.14 గంటలకు వస్తుంది. ముంబై ఎక్స్‌ప్రెస్‌ట్రైన్ 16340 సోమ, మంగళ, బుధ, శుక్రవారం ) ముంబై వెళ్లేందుకు పీలేరుకు రాత్రి 22.04 గంటలకు వస్తుంది. మధురై ఎక ్స ప్రెస్ ట్రైన్ 22715 ప్రతి శనివారం) మధురై వెళ్లడానికి పీలేరుకు సాయంత్రం 16.09 గంటలకు వస్తుంది. కాచిగూడ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ 22716 ప్రతి సోమవారం) కాచిగూడ వెళ్లడానికి పీలేరుకు ఆదివారం అర్ధరాత్రి1.00 గంటలకు వస్తుంది. పై ఎక్స్ ప్రెస్ రైళ్లు అన్ని పీలేరు స్టేషన్‌లో కొన్ని రైళ్లు ఆపడం లేదు. దాంతో కొన్ని ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ప్రజలు స్టేషన్‌లో రైళ్లు నిలుపుదల కోరుతూ గుంతకల్ రైల్వే డివిజినల్ మేనేజరు వెంకటరమణారెడ్డికి వినతిపత్రం అందించారు. సొంత పట్టణం పీలేరు కావడంతో వెంకటరమణారెడ్డి విశేష కషి ఫలితంగా అన్ని రైళ్లు పీలేరులో నిలుపుదలకు ఉత్తర్వులు అందాయి. అన్ని రైళ్లు పీలేరులో స్టాపింగ్‌ఉండటంతో పట్టణ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థిగా సుగవాసి బాలసుబ్రమణ్యం?

### అధిష్టానం ఆదేశాలతో బస్సు యాత్రకు హాజరు

రాజంపేట అర్బన్, జులై 10 ప్రభాతవార్త



రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ అభ్యర్థిగా అధిష్టానం మాజీ ఎంపి సుగవాసి పాలకొండ్రాయుడు తనయుడు బాలసుబ్రమణ్యంను తెరమీదకు తీసు కొచ్చింది. సోమవారం భవిష్యత్తుకు భరోసా పేరుతో తెలుగు దేశంపార్టీ రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గంలో చేపట్టిన బస్సుయాత్ర సోమవారం పుంగనూరు నియోజవర్గంలో జరుగుతోంది. పార్టీ అధిష్టానం నుంచి బాలసుబ్రమణ్యంను హాజరు కావాలని ఆదేశించినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. మొన్నటి వరకు పార్లమెంట్ అభ్యర్థిగా గంటా నరహరి పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్న విషయం తెలిసిందే. ఇటీవల వరుసగా పార్టీ అధిష్టానం నిర్వహించిన సర్వేలలో నరహరి అభ్యర్థిత్వంపై సానుకూల వాతావరణం కనిపించలేదని సమాచారం. దీనికితోడు మాజీ ఎంపి డికె కుటుంబం మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో అధికారపార్టీ ఎ ౖపు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. దీంతో నరహరి అభ్యర్థిత్యం అధిష్టానం పునరాలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈనేపథ్యంలోనే ఇప్పటికే పలుమార్లు చర్చల అనంతరం బాలసుబ్రమణ్యం అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసినట్లు సమాచారం. ఈ మేరకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డితో కలిసి బస్సుయాత్రలో పాల్గొన్నారు. బస్సు యాత్రలో రాజంపేట నియోజకవర్గ నేతలు జగన్‌మోహన్‌రాజు, బత్యాల చెంగల్‌రాయుడు కూడా పాల్గొన్నారు. కాగా విశ్వసనీయ వర్గాల ద్వారా అందిన సమాచారం ప్రకారం పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా అవకాశాలు కనిపించని పరిస్థితుల్లో కనీసం రాజంపేట అసెంబ్లి స్థానానికైనా తనకు అవకాశం కల్పించాలని పార్టీ అధినేత చంద్రబాబునాయుడును గంటా నరహరి కోరినట్లు తెలుస్తోంది. ఇదే విషయాన్ని నరహరి రాజంపేటలో ఇటీవల కొందరు నేతలను కలిసిన సందర్భంగా ప్రస్తావించినట్లు తెలుస్తోంది. వారు నాన్‌లోకల్‌గా మీకెలా అవకాశం వస్తుందని కూడా ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే బత్యాల, జగన్‌మోహన్‌రాజు హోరాహోరిగా టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అధిష్టానం త్వరలోనే రాజంపేట అసెంబ్లి నియోజకవర్గ పరిధిలోని నేతలను పిలిపించి అభ్యర్థిత్వంపై ప్రకటన చేసే అవకాశాలు ఉన్నాయని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ఈ ఎన్నికల్లో నూతన సామాజిక వర్గం నుంచి అభ్యర్థిని రంగంలోకి దించే అవకాశాలు ఉన్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.

# జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

జమ్మలమడుగు,జులై10, ప్రభాతవార్త:



9, 10 వార్డులలోని సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే డా.మూలె సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర లో ఏదైనా ప్రజలకు హామీలు ఇచ్చారో అంతకుమించి ప్రజలకు అనేకమై సంక్షేమ పథకాలతో నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదు జమ చేసి లబ్ధి చేకూరుస్తున్నా రన్నారు. జగనన్న సురక్ష ద్వారా పథకాలు అందుతున్నాయా లేదా తెలుసుకొని ఏదైనా ఇబ్బంది ఉంటే వెంటనే పరిష్కారం చేసి టోకెన్ నంబరు ఇచ్చి వాళ్ల సమ స్యలు పరిష్కరించే విధంగా పని చేయాలని ఎమ్మెల్యేలు, ముఖ్య నాయ కులు, అనుబంధ విభాగాల సంస్థల నాయకులు, నేరుగా ప్రజల వద్దకే వెళ్లి జగ నన్న అందిస్తున్న పథకాలు అందుతున్నాయో లేదో తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర యువజన కార్యదర్శి హనుమంతరెడ్డి, పట్టణ అధ్యక్షులు పోరెడ్డి మహేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ, 2వ వైస్‌ఛైర్మన్ సింగరయ్య, సలోమి, సచివాలయ కన్వీనర్ వేణుగోపాల్, కోఆప్షన్ సభ్యులు గజ్జెల లక్షుమయ్య, వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, సచివా లయం అధికారులు, వాలంటీర్లు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ, వార్డు వాలంటీర్ల సేవలు దేశానికి ఆదర్శం

లక్కిరెడ్డిపల్లె, జులై 10, ప్రభాతవార్త:



గ్రామ, వార్డు వాలంటీర్లు సేవలు ఏ రాష్ట్రంలో లేని విధంగా దేశానికి ఆదర్శంగా నిలుస్తూ ప్రతి ఇంటి తలుపు తడుపూ సంక్షేమ పథకాలు చేరవేయడంలో కీలక భూమిక పోసిస్తున్నారని ఇలాంటి వారిపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు అర్థరహితమని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, జడ్పీటీసీ రమాదేవి, మాజీ ఎంపీపీ అంబాబత్తిన రెడ్డయ్య పేర్కొన్నారు. సోమవారం మండలంలోని స్థానిక ఎంపీపీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ సీఎం వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి వాలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చి సంక్షేమ పథకాలను ప్రజల చెంతకు చేర్చే విధంగా అడుగులు వేశారని, మునుపెన్నడూ లేని విధంగా వాలంటీర్లు ప్రతి నెలా 1వ తేదీన తెల్లవారక ముందే పండుటాకుల చెంతకు చేరి పెన్షన్లు పంపిణీ చేయడం దేశ చరిత్రలో ఎక్కడా లేదన్న విషయం జనసేన అధినేత మరిచారన్నారు. సీఎం జగన్ ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారుల ఇంటి ముంగిటకు చేర్చే విషయంలో వాలంటీరు వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తున్న విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఉప మండలాధ్యక్షులు సమరసింహారెడ్డి, సర్పంచి వెంకట నారాయణరెడ్డి, ఎంపీటీసీలు లక్ష్మీనారాయణ, జగన్‌మోహన్ రెడ్డి, శంకర్ నాయుడు, సర్పంచులు రమణయ్య, గడ్డం కల్యాణి ప్రభాకర్‌రెడ్డి, సిద్దక నాగి రెడ్డి, కళాడి జనార్ధన్‌రెడ్డి, పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైద్యులు లేక వెలవెల పోతున్న టేకూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

పోరుమామిళ్ళ రూరల్, జులై 10 ప్రభాతవార్త :



టేకురుపేట లో జరగవలసిన పీఎంఎస్ఎంఏ ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష, అభియాన్ ప్రోగ్రాం ప్రతి ప్రతి నెల 9, 10వ తేదీలలో ప్రతి ప్రాథ మిక ఆరోగ్య కేంద్రంలో జరగాల్సి ఉండగా మన టేకురుపేటలో మాత్రం జరగదు. పోరుమామిళ్ల మండలంలో ప్రభుత్వ ఆసుపత్రిని నాడు నేడు ప్రోగ్రాం కింద ఎంతో సుందరీకరణ చేశారు. సర్పంచి రమణారెడ్డి శాయశక్తుల కృషిచేసి ఆసుపత్రిని మండలంలో నెంబర్ వన్ ఆసుపత్రిగా తీర్చిదిద్దారు. పీఎం ఎస్ ఎమ్ ఏ ప్రోగ్రామ్ గురించి అడిషనల్ డిఎం.హెచ్.ఓ డాక్టర్ చంద్రహాస్ రెడ్డి గారిని వివరణ కోరగా టేకురుపేట పిహెస్ లోనే ఈ ప్రోగ్రాం జరగాలి. కానీ వాళ్లు జరపడం లేదని చెప్పారు. గతంలో చాలాసార్లు సూపర్వైజర్లను మెడికల్ ఆఫీసర్లకు చెప్పిన కూడా వాళ్లు వినడం లేదు. పై అధికారులకు ఈ విషయం తెలియజేసి టేకురు పేట ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని సమాధానం ఇచ్చారు. గతంలో కడప అడిషనల్ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఖాదర్ వలీ టేకురుపేట ప్రభుత్వాసుపత్రి సిబ్బందిని పోరుమామిళ్లలో సిహెచ్ లో పిఎంఎస్ఎం ప్రోగ్రాం పెట్టకూడదు.. టేకురుపేట లోనే పెట్టాలి మీరు ఎందుకు పోరుమామిళ్ల పెడుతున్నారని, మళ్ళీ ఇటువంటి నిర్లక్ష్య సమాధానం చెప్తే చర్యలు తీసుకోవాల్సి వస్తుందని చెప్పారు. కానీ టేకురిపేట వైద్య సిబ్బంది మాత్రం వినరు ? మేము ఎవరి మాట వినము మా రూటే సపరేటు అనే విధంగా ప్రవర్తించారు. టేకురుపేట సర్పంచి రమణారెడ్డి ఈ విషయమై చాలాసార్లు పై అధికారులు తెలియజేసిన పట్టించుకుండే వారే లేరని చెప్పారు. జిల్లా అధికారులు ఏం , చేస్తున్నారో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## మా అన్న మాటే మాకు శిరోధార్యం

### మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జబీవుల్లా



ప్రొద్దుటూరు జులై 10, ప్రభాతవార్త

గత మున్సిపల్ ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్న వైయస్ మహమూద్ ను కలసి తమ కుటుంబాన్ని వైసీపీ లోకి ఆహ్వానించారని ఆ సమయంలో తాము అందుబాటులో లేని కారణంగా కండువా కప్పుకోలేదని కానీ అన్న మాటే శిరోధార్యంగా నాటి నుండి ఏనాడూ టిడిపి వెంట నడవలేదని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జబీవుల్లా పేర్కొన్నారు. సోమవారం తమ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి తమ కుటుంబం పై చేసిన వ్యాఖ్యలకు ఆయన ఘాటుగా స్పందించారు. తాను వైసీపీలో కండువా కప్పుకోలేదన్న మాట వాస్తవమేనని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి స్వయంగా తమ అన్న వైఎస్ మహమూద్ ను కలిసి వైసీపీ లోకి ఆహ్వానించారని, మా కుటుంబంలో మహమూద్ మాటే తనకు, తన కుటుంబ సభ్యులకు శిరోధార్యమని, వివరించారు. ముస్లిం సమాజం మనోభావాలు దెబ్బ తినేలా దర్గా తొలగించడాన్ని తాము నివేదించామని పేర్కొన్నారు. టిడిపి ఇన్చార్జి ప్రవీణ్ రెడ్డి నేతృ త్వంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరమన్నారు. వరదరాజుల రెడ్డి ప్రొద్దుటూరు రాజకీయ భీష్ముడని, ప్రొద్దుటూరులో మాజీ ఎమ్మెల్యే రమణారెడ్డి కాక మిగిలిన వారంతా వరదరాజులరెడ్డి శిష్యులేనని గుర్తు చేశారు. టిడిపి లో ఎవరికి ఎమ్మెల్యే టికెట్ వచ్చిన గెలిపించుకుంటామని తెలిపారు. కౌన్సిలర్ మహమూద్ గౌస్ మాట్లాడుతూ తాము కేవలం ఒక వార్డుకే పరిమి తం అయితే, 200 ఓట్లే తమకు వుంటే తాము టిడిపిలో చేరితే 20 మందితో పత్రికాముఖంగా విమర్శించడమేమిటో అర్థం కావడం లేదన్నారు. వాస్తవాలు ప్రజలందరికీ తెలుసని, 2024 ఎన్నికలలో 20వేల ఓట్లను ప్రభావితం చేసి తమ సత్తా ఏంటో నిరూపిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు పాణ్యం సుబ్బరాయుడు, శ్రీరామ ఓబులేసు, హమీద్, నాయకులు ముజా హిదీన్ పాల్గొన్నారు.

## నంద్యాలంపేట -2లో జగనన్న సురక్ష కార్యక్రమం

మైదుకూరు జులై 10, ప్రభాతవార్త



మైదుకూరు మండలం పరిధిలోని నంద్యాలంపేట సచివాలయం- 2లో జగనన్న సురక్ష కార్యక్రమం ఎంపీడీఓ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజల సమస్యలను ఎంపీడీఓ రమణారెడ్డి పరిష్కరించడం జరిగింది. ఎంపీడీఓ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో అన్ని అర్హతలు ఉండి ప్రభుత్వ పథకాలు అందని వారిని గుర్తించి వారికి వెంటనే పథకాలు అందించే కార్యక్రమమే ఈ జగనన్న సురక్ష కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రమణా రెడ్డితో పాటు పంచాయతీ సెక్రటరీ,,ఈవో (పి.ఆర్ అండ్ ఆర్. డి),ఏపీవో, ఏఈ( పంచాయతీరాజ్), ఏఈ (ఆర్డబ్ల్యూఎస్ ),ఎంఈవో పద్మలత,డీటీ మల్లిఖార్జున,సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపు తప్పి ఇద్దరికి గాయాలు

రామసముద్రం జులై 10, ప్రభాతవార్త

మండలం చెంబకూరు సమీపంలోని కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఇద్దరికి గాయాలైన సంఘటన సోమవారం చోటుచేసు కుంది. బాధితుని కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మదన పల్లికి చెందిన అప్సర్, జమీర్, సయ్యద్ భాష ఆల్చేపల్లికు వచ్చి తిరుగు ప్రయాణం లో మలుపు వద్ద ద్విచక్ర వాహనంలో వస్తుండగా వాహనం అదుపు తప్పి పడిపోయారు. ఈ ప్రమాదంలో అప్సర్‌కు తీవ్ర గాయాలు కాగా, మరో వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు గుర్తించి అప్సర్ ను రామ సముద్రం పిహెచ్‌సికి చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం మదనపల్లికి సిఫార్సు చేశారు.

## మత్స్యకారుడు వలలో చేప

రామసముద్రం జులై 10, ప్రభాతవార్త



మండలంలోని చొక్కాడ్లపల్లి పంచాయతీలో కనగాని చెరువులో మత్స్యకారుడు శ్రీధర్ పంచాయతీ వేలంపాట నిర్వహించడంతో ఆ చెరువును దక్కించుకున్నాడు.చెరువు నిండి మరవపోయినప్పటి నుంచి చేపలు పట్టి అమ్ముకొని జీవనం సాగిస్తున్నాడు.చెరువులో నీరు అయిపోయే దశకు రావడం తో చేపలు అతి పెద్దగా అయిపోయాయి. దాదాపు 10 కిలోల పైగా 40 కిలోల వరకు ఉన్నాయని అతను తెలిపాడు.ఆదివారం వల వేయడంతో ఆ వలలో దాదాపు 30 కిలోల వరకు ఉన్న అతి పెద్ద చేప దొరికి దానితోపాటు 20 కిలోల 10 కిలోలవి దొరికాయి. వాటిని అమ్మేందుకు మండల కేంద్రంలోని రామ సముద్రానికి తీసుకురాగా చేపను చూసేందుకు ప్రజలు పోటీ పడ్డారు.

## ఏపీ 31 మిస్సింగ్ సినిమాలో ఏఆర్ సిఐది అతిథి పాత్ర మాత్రమే

ప్రొద్దుటూరుఅర్బన్ జులై 10, ప్రభాతవార్త



ఏపి 31 నంబర్ మిస్సింగ్ సినిమాలో వైజాగ్ ఏఆర్ సిఐ స్వర్ణలత చేసింది కేవలం గెస్ట్ రోల్ మాత్రమేనని మూవీ డైరెక్టర్ కె.వి.ఆర్ స్పష్టం చేశారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ సినిమాలో వైజాగ్ ఏఆర్ సిఐ స్వర్ణలత చేసింది కేవలం గెస్ట్ రోల్ మాత్రమేనని, ఆమె హీరోయిన్ కాదని, ఎలాంటి పెట్టుబడి పెట్టలేదని తెలిపారు. సినిమా తొలి షెడ్యూల్ హైదరాబాద్ లో జరిగిందని, రెండవ షెడ్యూల్ కోసం వైజాగ్ కు వెళ్లినప్పుడు సినిమా మేనేజర్ ఈశ్వర ప్రసాద్ ద్వారా తమకు పరిచయమైందని పేర్కొన్నారు. సినిమా కంటెంట్ మహిళలపై జరుగుతున్న దౌర్జన్యాలు, అరాచకాలపై కావడంతో ఆమె కూడా చిన్న క్యారెక్టర్ చేశారని, ఆమె హీరోయిన్ కాదని, హీరోయిన్‌గా బిగ్ బాస్ లహరి నటించారని వివరించారు. నిర్మాతగా నారాయణ స్వామి వ్యవహా రించారని తెలిపారు.

## సిస్టం ఆపరేటర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి

### సిపిఐ కార్యదర్శి పి. శ్రీరాములు

మైదుకూరు జులై 10, ప్రభాతవార్త



పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం మైదుకూరు ఎమ్మార్వో కార్యాలయం దగ్గరికి వెళ్లిన సిపిఐ నాయకులు కార్యకర్తలు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పవన్‌కుమార్‌ను దుర్భాషలాడిన సిస్టం ఆపరేటర్ సుబ్బారెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అయితే స్థానిక ఇందిరమ్మ కాలనీకి చెందిన మహిళలు మండల రెవెన్యూ అధికారి కి పది రోజులైనా మాకు రేషన్ బియ్యం ఇవ్వడం లేదని రోజు బియ్యం కోసం కూలి పనులు వదులు కుంటున్నామని వారి బాధను ఎమ్మార్వోకు చెప్పాలని వెళ్తుంటే సిస్టం ఆపరేటర్ చిన్న సుబ్బారెడ్డి బయటికి వచ్చి వారిని దుర్భాషలాడుతూ బయటికి వెళ్లాలని కోరాడు. అది విన్న మేము పేదల సమస్యల కోసం వస్తే దుర్భాషలాడడం ఏంటని ఇది మంచి పద్ధతి కాదు అని చెబుతున్న వినకుండా దుర్భాషలాడుతుంటే సబ్ జిల్లా అధ్యక్షులు పవన్ తన సెల్ ద్వారా చిత్రీకరించడానికి ప్రయత్నించగా అతను పవన్ పై దుర్భాషలాడుతూ మెడ పట్టుకొనిబయటకు తోసేసి సెల్ లాక్కొని లోపలికి వెళ్లి ఎంత చెప్పినా వినకుండా సెల్లులోని చిత్రాలను డిలీట్ చేసి భయాందోళనలకు గురి చేసాడు. కావున చిన్న సుబ్బారెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మా ర్వో కార్యాలయం దగ్గర ఆందోళన నిర్వహించారు. దీనిపై ఎమ్మార్వో స్పందిస్తూ ముఖ్యమంత్రి పర్యటనలో ఉన్న సందర్భంగా రేపు డ్యూటీకి వచ్చిన తర్వాత తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. అక్కడికి వచ్చిన ఎస్ఐకి అతనిపై కేసు నమోదు చేయాలని తెలియజేయడం జరిగింది. ప్రతి పేద కుటుంబానికి ఒక హెక్టారు ప్రభుత్వ భూమి మంజూరు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ, సిపిఐ, అను బంధ సంఘమైన ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఏరియా కార్యదర్శి పి.శ్రీరాములు మాట్లాడుతూ మైదుకూరు మండలంలోని నంద్యాల పేట, మిట్ట మానపల్లె, ఆదిరెడ్డి పల్లె తండా లాంటి ప్రాంతాల్లో ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నారని పేద ప్రజలు వ్యవసాయ కూలీలు ఎనిమిది సంవత్సరాలుగా ప్రభుత్వ భూములను మంజూరు చేయాలని పలుమార్లు ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరిగిన ప్రయోజనం లేదని ఇప్పటికైనా ప్రభు త్వ భూములను కాపాడి పేదలకు పంపిణీ చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యవర్గ సభ్యులు భాస్కర్, బి.పిరయ్య, బికేఎం యు జిల్లా నాయకులు శ్రీనివాసులు, ఏసు,శావలి, జయరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పవన్ కుమార్, ఉపాధ్యక్షుడు బివి బాలాజీ, సుబ్బమ్మ, పాలమ్మ, లక్ష్మీదేవి, మేరీ, రాజేశ్వరి, బాబు,మత్తుస, రసూల్, ప్రసాద్, రాజా, సునీల్, కరిముల్లా, బి. భాస్కర్ బాబు, రాణి, గౌసియా, ఆచారమ్మ పాల్గొన్నారు.

## విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు దుకాణాల్లో తనిఖీలు

జమ్మలమడుగు, జులై 10, ప్రభాతవార్త:



ముద్దనూరు మండలంలో ఉన్న విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల దుకాణాలను భూ సంరక్షణ విభాగం, కడప ఏడీఏ పర్యవేక్షణ అధికారిని ఎల్.అనిత స్థానిక మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి అధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డితో కలిసి దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దుకాణాల యజమానులు అన్ని అనుమతులు కలిగిన ఉత్పత్తులను మాత్రమే రైతులకు విక్రయించాలని తెలిపారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను మాత్రమే విక్రయించాలని తెలిపారు. తనిఖీలో లైసెన్సు కాలపరిమితి, ఎరువులకు సంబం ధించిన ఫారం సీలు, పురుగు మందులకు సంబంధించిన వీసీలను తనిఖీ చేసినట్లు తెలిపారు. అనుమతులు లేని వాటిని విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుం టామని తెలిపారు. ఉప్పలూరులో ఉన్న పురుగు మందులు దుకాణాల్లో సరిగా పత్రాలు లేని వాటిని గుర్తించి రూ.46వేలు విలువ కలిగిన పురుగు మందులను గుర్తించి అమ్మకాలు నిలుపుదల చేసినట్లు తెలిపారు. అలాగే ముద్దనూరులో ఎరువులకు సంబంధించి రూ.1.06లక్షల విలువ చేసే ఉత్పత్తు లకు అమ్మకాలు నిలుపుదల చేయడం జరిగింది. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన వాటిని మాత్రమే రైతులకు విక్రయించాలని తెలిపారు. లైసెన్సులు లేకుండా ఎవ్వరైనా వ్యాపార లావాదేవీలు కొనసాగిస్తే అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆయా డీలర్లు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమం

పోరుమామిళ్ల రూరల్, జులై 10, ప్రభాతవార్త



బి. కోడూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నందు వైద్యాధికారి వినీత్ కుమార్ రాజు ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో 10మంది గర్భిణీ స్త్రీలు, 5మంది బాలింతలు పాల్గొన్నారు. వీరికి రక్త పరీక్ష లు, ఎత్తు, బరువు, హెచ్ ఐ వి పరీక్షలు, రక్తం గ్రూప్ పక్షలు, షుగర్, బిపి పరీక్షలు ల్యాబ్ టెక్నీషియన్ చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో చేసినట్లు వైద్యాధి కారి వినీత్ కుమార్ రాజు తెలిపారు. ఈకార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్స్ పుష్పాంజలి మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ డాక్టర్స్ పర్యవేక్షణ లో పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో వైద్యా ధికారి వినీత్ కుమార్ రాజు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నాగ మణి, ఆరోగ్యపర్య వేక్షకులు విజయలక్ష్మి పబ్లిక్ హెల్త్ నర్స్ పుష్పాంజలి పాల్గొన్నారు.

## రోడ్డుకు మరమ్మతులు నిర్వహించాలి : డీవైఎఫ్ఐ

జమ్మలమడుగు, జులై 10, ప్రభాతవార్త:

పట్టణంలోని స్థానిక నారపుర వెంకటేశ్వర దేవస్థానంలో పశువుల ఆసుపత్రి ఎదురుగా చేపట్టాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ తెలిపారు. సోమవారం గతుకుల రోడ్డును డీవైఎఫ్ఐ నాయ కులు సందర్శించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ మాట్లా డుతూ చాలా రోజుల నుంచి పశువుల ఆసుపత్రి ఎదురుగా నారాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానం రోడ్డు గతుకులుగా ఏర్పడిందని దీని ద్వారా ద్విచక్ర వాహనదారులకు, ఇతరులకు తీవ్ర అసౌకర్యంగా ఉందన్నారు. చిన్న పిల్లలు సైకిల్ మీద రావాలన్నా, తల్లిదండ్రులు ద్విచక్ర వాహనదాల ద్వారా రావాలన్నా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ మధ్య కాలంలో ప్రైవేటు పాఠశాల బస్సు ప్రమాదానికి గురైందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘర్షణలో వ్యక్తి మృతి

ప్రొద్దుటూరు క్రైం, జులై 10, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరులోని వైఎంఆర్ కాలనీలో గుమ్మళ్ల రామ్మోహన్ రెడ్డి(అనే వ్యక్తి ఆర్థిక లావాదేవీల విషయంలో పంచాయతీ జరుగు తున్న సందర్భంలో తోపులాట చోటు చేసుకుంది. దీంతో కింద పడ్డిన రామ్మో హన్‌రెడ్డికి గాయాలు అయ్యాయి. ఆయనకు బీపీ, షుగర్ జబ్బులు ఉన్న కారణంగా గుండెల్లో నొప్పి రావడం జరిగింది. దీంతో వెంటనే ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. ఆసుపత్రిలో కొద్ది సేప టికే మృతి చెందాడు. వైద్యులు గుండె పోటుతో మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడి చెల్లెలు త్రీటౌన్ పోలీసు స్టేషన్‌లో మా అన్నను చంపారని ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతుని శవ పరీక్ష నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## రైతులు మేలు జాతిగ్రాసాలను సాగుచేసుకోవాలి

వాల్మీకిపురం, జులై 10 ప్రభాతవార్తః



పాడి రైతులు మేలుజాతి గ్రాసాలను సాగుచేసుకోవాలని పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ నీరజ అన్నారు. సోమవారం వాల్మీకిపురం ఆర్‌బీకే మండలంలోని జర్రావారిపల్లె ఆర్‌బీకే కేంద్రాలలో పశుగ్రాస వారోత్సవాలను నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పాడికి ఆధారం పచ్చి మేతని పాల ఉత్పత్తిని పెంచడానికి నాణ్యమైన పశుగ్రాసాలను సాగుచేసుకోవాలని సూచించారు. పచ్చి మేతలు దాన్యపు జాతి , పప్పు జాతి,పశుగ్రాసపు చెట్లు ఉంటా యన్నారు. రైతులు పశు విజ్ఞాన బడి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచి ముని భాస్కర్, పశు వైద్యాధికారిణి చరిత, సిబ్బంది వరప్రసాద్, శివకుమార్, పాడి రైతుల పాల్గొన్నారు.

## బస్సు యాత్రలో రాముడు

రాయచోటి, జులై 10 ప్రభాతవార్త :



అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం వాయల్పాడు కలికిరి గుర్రంకొండ మండలాల్లో సోమవారం జరిగిన రాష్ట్ర భవిష్యత్‌కు చంద్రబాబు గ్యారెంటి చైతన్య బస్సు యాత్రలో రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు. బస్సు యాత్రలో నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి తదితకర నాయకులతో కలిసి పాల్గొన్నారు. రాంప్రసాద్‌రెడ్డి వెంకట రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు ఆరోగ్య పరీక్షలు

### డాక్టర్ రమేష్‌రెడ్డి

పీలేరు, జులై 10 ప్రభాతవార్తః



తల్లిబిడ్డ సంక్షేమం సాధ్యపడాలంటే తరచూ సరైన సమయానికి ఆరోగ్య పరీక్షలు తథ్యమని తలపుల ప్రధాన వైద్యులు రమేష్‌రెడ్డి తెలిపారు. సోమవారం తలపుల పీహెచ్‌సీ కేంద్రంలో నిర్వహించిన పీయం ఎస్‌యం ఏ కార్యక్రమంలో పీహెచ్‌సీ పరిధిలోని గర్భిణీలకు అధిక రక్తపోటు, మధుమేహం, హిమోగ్లోబిన్ , బరువు తూచడం మొదలగు రక్త, మూత్రపరీక్షల ద్వారా ఆరోగ్య సమస్యలు నిర్ధారించి అవసరమైన మందులు పంపిణీ చేసి సలహాలు ఆరోగ్య సూచనలు ఇచ్చారు. ఫలితంగా ఆరోగ్యకర శిశువు జన్మించి మందుతరాలకు వ్యాధుల రహిత సమాజం సాధ్యపడుతుందని డాక్టర్ రమేష్‌రెడ్డి తల్లులకు హితవు పలికారు. ఈకార్యక్రమంలో పీహెచ్ఎన్ ఆదిలక్ష్మి, పర్యవేక్షకులు కష్ణయ్య, కుసుమ, ఏఎన్ఎం నాగవేణి, కుమార్, లక్ష్మీ, అనిత, శిరీష ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్సార్ శాశ్వత భూ హక్కు, భూరక్షణ పథకం ప్రారంభం

### తహశీల్దారు నరసింహులు

కేవి.పల్లె, జులై 10 ప్రభాతవార్తః



మండలంలోని మఠంపల్లె గ్రామం వైఎస్సార్ శాశ్వత భూహక్కు భూరక్షణ పథకం ప్రారంభించినట్లు తహశీల్దారు నరసింహులు తెలిపారు. మండల సర్వేయర్ హరికష్ణ మాట్లాడుతూ మఠంపల్లె గ్రామం రైతుల సహకారంతో బూమి సమస్యలు రీసర్వే నందు శాశ్వత పరిష్కారం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మఠంపల్లె సర్పంచి రాజన్న, ఎంపీటీసీ హరిబాబు, సచివాలయ సర్వేయర్లు నాగేంద్రబాబు, లింగేశ్వర, రెవెన్యూ అధికారి

## విద్యార్థులకు ప్రభుత్వమే పాఠ్యపుస్తకాలు అందించాలి

### – ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాల ఎదుట నిరసన




జమ్మలమడుగు, జులై 10, ప్రభాతవార్త:

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎ.వినయ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ప్రారంభించి నెల రోజులు గడుస్తున్నా ఇంత వరకు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇవ్వకపోవడం దారుణమన్నారు. సాక్ష్యాత్తు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పాఠ్య పుస్తకాలు ఇవ్వడం లేదని ప్రకటించారని పాఠ్య పుస్తకాలు ఇవ్వకుంటే విద్యార్థులు ఎలా చదువుకుంటారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సీఎం జగన్ అధికారంలోకి రాక ముందు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పెట్టేవారని ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మధ్యాహ్న భోజనాన్ని కూడా రద్దు చేశారని ఇప్పుడు ఏకంగా విద్యార్థులు చదువుకునే పాఠ్యపుస్తకాలు కూడా ఇవ్వలేమంటూ ప్రకటించారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి వెంటనే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు చదువులకు ఆటంకం కలగకుండా వారికి పాఠ్య పుస్తకాలు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సుభహాన్, మురళీ, రాజా, కళాశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఎంపీపీ ఆధ్వర్యంలో గర్భవతులకు వైద్య పరీక్షలు

వీరబల్లి, జూలై 10, ప్రభాతవార్త



మండలంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం స్థానిక వైసీపీ నాయకులు ఎంపీపీ గాలివీటి. రాజేంద్రనదారెడ్డి ఆధ్వర్యంలో గర్భవతులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా గర్భవతులకు అవసరయ్యే బీపీ, హెచ్ బి, పరీక్షలు నిర్వహించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ నేడు జగనన్న పేద ప్రజలకు మంచి ఆరోగ్యం అందించాలనే ఉద్దేశంతో నాడు నేడు కార్యక్రమం ద్వారా ఆరోగ్య కేంద్రాలకు కావలసిన పరికరాలు, సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందనారు ఆరోగ్య శ్రీ పథకం ద్వారా లక్షలు విలువ చేసే ఆపరేషన్‌లు ఉచితంగా చేయుస్తున్నారన్నారు. 108 వాహనాల ద్వారా అత్యవసరం వైద్యం కోసం మెరుగైన ఆసుపత్రులకు తరలిస్తున్నారని తెలిపారు. అలాగే 104 వాహనం ద్వారా వారి ఇంటికే వెళ్లి వైద్య సదుపాయం అందిస్తున్నారని తెలిపారు. గర్భవతులు కాన్పుల కోసం పట్టణాలకు వెళ్లకుండా వైద్యం అందిసరున్నారని తిలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో 24 గంటలు వైద్య సదుపాయం కల్పిస్తున్నారని అయన తెలిపారు. అనంతరం గర్భవతులకు పోషక పదార్థాలతో కూడిన ఆహారాన్ని అందించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్లు వినయ్ బాబు, మనీషా, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సీసీ రోడ్డును పరిశీలించిన ఎంపిపి

వీరబల్లి, జూలై 10, ప్రభాతవార్త



మండలం లోని గుర్రాప్ప గారి పల్లి పంచాయతీ, ఎగువ కోనేటి వాండ్ల పళ్ళు లో నిర్మిస్తున్న సీసీ రైడ్లను ఎంపీపీ గాలివీటి. రాజేంద్రనదా రెడ్డి, సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నాణ్యతగా పనులు చేపట్టాలని, అసిస్టెన్స్ ఇంజనీర్ కు చూచించారు. పదికాలాల పాటు ప్రజలకు పటిష్టంగా ఉండాలానే ఉద్దేశం తో ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది అన్నారు. ఈ నిధులు జిల్లా పరిషత్ చెర్మన్ అకేపాటి. అమర్నాద రెడ్డి మంజూరు చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక వైసీపీ నాయకులు సుబ్బరామ రాజు, శ్రీరాములు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు సురక్షితం

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ నాగరాజు

ఖాజీపేట, జూలై 10, ప్రభాతవార్త :



ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు సురక్షితమని రాబోయే వర్షా కాలంలో గర్భిణీ మహిళలు తగిన జాగ్రత్తలు పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ నాగరాజు పేర్కొన్నారు. ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సోమవారం ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ఎస్. అయేషా సుల్తానా ఆధ్వర్యంలో జరుగుతున్న సమయంలో జిల్లా అధికారి వచ్చి కార్యక్రమాన్ని పరిశీలించి డాక్టరు కు, సూపర్ వైజర్స్ కు వైద్య సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు, గర్భిణీ మహిళలకు తగిన సూచనలు, సలహాలు, ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ గర్భిణీ మహిళలు పౌష్టికాహారం పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, మహిళల్లో రక్త హీనతను తగ్గించాలంటే అంగన్వాడీ కేంద్రాలలో ఇచ్చే పౌష్టకాహారాన్ని గర్భిణీ మహిళలు తప్పకుండ తినాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణీ మహిళలు నమోదు చేయించుకున్నందుకు రూ. 1000 ప్రభుత్వం ఆసుపత్రుల్లో గర్భిణీ పరీక్షలు చేయించుకున్నందుకు రూ. 2000 లు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పు చేయించుకున్నందుకు జనని సురక్ష యోజన పథకం ద్వారా గ్రామీణులకు రూ. 1000లు పట్టణ వాసులకు రూ. 600లు, జనన నమోదు, మొదటి విడత మూడు వ్యాధి నిరోధక టీకాలు బిడ్డకు వేయించుకున్నందుకు రూ. 2000 లు, ప్రధాన మంత్రి మాతృత్వ యోజన పథకం ద్వారా గ్రామీణ గర్భిణీ, మరియు బాలింతలు, మొత్తం రూ. 6000లు అందుతుందన్నారు. దీని ద్వారా తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని డాక్టర్ నాగరాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారులు మాచనూరు రాఘవయ్య, బి.నాగభూషణం,సిహెచ్ఓ వెంకటసుబ్బమ్మ ఆశా నోడల్ పర్సన్ అరుణ కుమారి, సూపర్ వైజర్స్ శోభన్ బాబు, కృష్ణప్రియ, సిహెచ్ఓ లు,వైద్య సిబ్బంది ఏయన్‌యంలు, ఆశా కార్యకర్తలు, గర్భిణీ మహిళలు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ మహిళ మృతి

రామాపురం, జూలై 10, ప్రభాతవార్త :



కర్నూలు - చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం కొత్త రోడ్డు నారాయణపురం సమీపంలో జులై 3 వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో గువ్వలచెరువు కు చెందిన సయ్యద్ మహబూబ్ జాన్ మహిళ తీవ్ర గాయాలు కాగా చికిత్స కోసం తిరుపతి ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు అనంతరం చికిత్స పొందుతూ సోమవారం సయ్యద్ మహబూజాన్.( 47) అనే మహిళ మృతి చెందిందనీ ఎస్సై కొండారెడ్డి తెలిపారు.

## విశ్వవిద్యాలయ అభివృద్ధి నిధుల కోసం సిఎం నిధులు విడుదల

వైవీయూ, జూలై 10, ప్రభాతవార్త :



యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్, రిజిస్ట్రార్ ఆచార్య వైపి వెంకటసుబ్బయ్య ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని సోమవారం కొప్పర్తి లోని ఇండస్ట్రియల్ ఎస్టేట్లో కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రానికి రూ.6.5 కోట్లు నిధులు మంజూరు చేసినందుకు, యోగివేమన విశ్వవిద్యాలయ ఉపకులపతిగా తనకు అవకాశం కల్పించినందులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆచార్య చింతా సుధాకర్, ఆచార్య వైపి వెంకటసుబ్బయ్య లు విశ్వవిద్యాలయ అభివృద్ధి అవసరాల కోసం రూ. 40 కోట్లు నిధులు ఇవ్వాలని కోరారు. విశ్వవిద్యాలయ పరిపాలన భవనం, స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ భవన నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయని వాటికోసం రూ.17 కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. మొత్తంగా రూ.40 కోట్ల నిధులు అవసరమవుతాయని వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ విశ్వవిద్యాలయ అవసరాలను చూడాలంటూ అక్కడే ఉన్న ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి సూచించారు.

## అగ్రహారంలో ప్రారంభమైన ఇంటింట సర్వే కార్యక్రమం

రాజంపేట,జూలై 10, ప్రభాతవార్త :

ప్రపంచంలో నే ప్రఖ్యాతి గాంచిన ముగ్గురాళ్ళ గనులున్న ప్రాంతంలో, గత కొన్ని దశబ్దాలుగా అష్ట కష్టాలు అవస్థలుపడుతున్నఅగ్రహారం గ్రామం కు అదృష్టం ఎట్టకేలకు వరించింది. దీంతో ఏ.పి.ఎం.డి.సి అధికారులు కొన్నిటీములుగా ఏర్పడి సోమవారం అగ్రహారంలో సర్వే చేపట్టారని సోత్రియం దారుడు రుగంటి నవీన్ తెలిపారు. తొలిరోజు డోర్‌టు సర్వేకి అయన హాజరైన టీమ్ లీడర్లకు అన్ని విధాల న్యాయం చేయాలని కోరారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. గత రెండు దశబ్దాలుగా ఎన్నో ప్రభుత్వాలు అగ్రహారం గ్రామస్థుల అవస్థలు చూసిన వారే గాని ఆదుకున్న వారు లేరన్నారు. అయితే గత నాలుగేళ్ల నుంచి వై.సి.పి. మండలకన్వీనర్ వత్తులూరు సాయికిషోర్ రెడ్డి పట్టుబట్టి ఎం.పి. మిథున్ రెడ్డిని, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులును కలిసి అన్ని గ్రామాలతో పాటు అగ్రహారం కు కూడా న్యాయం చేయాలని సాయికిశోర్ పట్టుపట్టడంతోనే అగ్రహారం నేడు న్యాయం జరుగుతుందని, ఆయన, ప్రజాపతి నిధులు సారవతోనే నేడు అగ్రహారంకు పరిహారం ఇచ్చే అవకాశం కల్గించింది సాయికిశోర్ రెడ్డేనని నవీన్, మాజీ ఎంపిటిసి సుబ్రహ్మణ్యం, ముస్లిం మైనారిటి నాయకుడు కరీముల్లా, అనీల్ గ్రామస్థులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## బికెపల్లె కాలనీల్లో మౌలిక వసతులు కల్పించండి

### మున్సిపల్ ఛైర్‌పర్సన్‌కు జనసేన నాయకులు వినతి

మదనపల్లె, జులై 10 ప్రభాతవార్త :



పట్టణ శివారు ప్రాంతంలో ఉన్న బికెపల్లె కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలని సోమవారం జనసేన నాయకులు మైఫోర్స్ మహేష్ ఆధ్వర్యంలో ఆ ప్రాంత వాసులు మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల రోజుల క్రితమే బికెపల్లె ప్రాంతంలోని వైఎస్ఆర్‌కాలనీ, అనపగుట్ట, మంజునాథ్‌కాలనీ, చంద్రాకాలనీ, శ్రీవారినగర్ ప్రాంతాల్లో మురుగునీటి కాలువలు, రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ప్రయోజనం లేకుండా పోతోందన్నారు. నిరుపేదలు నివసించే ఈ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోకపోతే రిలేనిరాహారదీక్షలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులతో పాటు ఆ ప్రాంతవాసులు పాల్గొన్నారు.

## వాల్మీకి కుటుంబాలను ఆదుకోండి

### అధ్యక్షులు పులి శ్రీనివాసులు

మదనపల్లె, జులై 10 ప్రభాతవార్త :



ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన, వికలాంగులుగా మారిన వాల్మీకి కుటుంబ సభ్యులను ఆదుకోవాలని వ్యవస్థాపక అధ్యక్షులు పులిశ్రీనివాసులు తెలి పారు. సోమవారం సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన స్పందనా కార్య క్రమంలో ఆర్డీఓ ఎంఎస్.మురళికి ఆయన బాధిత కుటుంబాలతో కలసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాటాడుతూ అల్లనేరుడు పండ్లు సేకరణలో ప్రమాదవశాత్తు వికలాంగులుగా, ప్రాణాలు కోల్పోయిన వారికి ప్రభుత్వం ఆర్థికసాయం అందించి వెంటనే ఆదుకోవాలన్నారు. కులవృత్తిలేని వాల్మీకులకు అల్లనేరేడుపండ్లు సేకరణ కూలీల పనుల్లోను ఉన్నారన్నారు. ప్రాణాలు కోల్పోయిన కుటుంబాల్లో ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు. పిటిఎం, రామసముద్రం, కురబలకోట మండలాల్లో వాల్మీకులు ప్రాణాలు కోల్పోయిన నిమ్మనపల్లె, రూరల్ మండలాల్లో పలువురు గాయాలకు గురయ్యారన్నారు. అనంతరం సబ్‌కలెక్టరేట్ ఆవరణంలోని గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేశారు.

## మిగులు భూములు గిరిజనులకు పంచాలి

### సిపిఐ నాయకులు డిమాండ్

మదనపల్లె, జులై 10 ప్రభాతవార్త :



గిరిజనులకు ప్రభుత్వ మిగులు భూములు పంపిణీ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి క్రిష్ణప్ప, సిపిఐ జిల్లాకార్యవర్గసభ్యులు సాంబశివాలు డిమాండ్ చేశారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద వీరు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్ళు అవుతున్నా దళిత గిరిజ కుటుంబాలకు ప్రభుత్వ మిగులు పంపిణీ చేపట్టలేదన్నారు. వైఎసి నాయకులు అక్రమంగా భూములు ఆక్రమించుకొని కోట్లు గడిస్తున్నారన్నారు. భూ పంపిణీ రద్దు చేసే కలెక్టర్ ఆదేశా లను వెనక్కి తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో సిపిఐ వ్యవసాయకార్మిక సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన దీక్షలు చేపడుతామన్నారు.

## గ్రాండ్ మాస్టర్ సురేష్‌కు వెస్ట్‌కోచ్ అవార్డు

మదనపల్లె, జులై 10 ప్రభాతవార్త :



గ్రాండ్ మాస్టర్ డాక్టర్ ఏఆర్. సురేష్‌కు సోమవారం తిరుపతిలో వెస్ట్‌కోచ్ అవార్డు ప్రధానం చేశారు. తిరుపతిలోని గవర్నమెంటు యూత్ హాస్టల్ నందు కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా జిల్లా సెలక్షన్ పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా మదనపల్లె యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ వ్యవ స్థాపకులు డాక్టర్ ఏఆర్.సురేష్‌కు వెస్ట్‌కోచ్ అవార్డుతో సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడూతు యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ద్వారా ఎందరో ఉత్తమ కరాటే విద్యార్థులను, కరాటే మాస్టర్లను తయారు చేసి, ఆత్మరక్షణ విధ్యను ఉచితంగా బోధిస్తూ పలువురి మన్ననలు పొందారన్నారు. కార్యక్రమంలో వక్తలు డాక్టర్ డివిఎస్.నాయుడు, మాస్టర్ టి.మహేశ్వర్, కె.జ్యోతిషారెడ్డి పాల్గొన్నారు.

## బానసంచా దుకాణంపై చర్యలు తీసుకోండి

పుల్లంపేట, జులై 10 ప్రభాతవార్త

పుల్లంపేట మండల కేంద్రంలో బైపాస్‌రోడ్డులో ఉన్న బాణాసంచ దుకాణంపై సంవత్సర క్రితం ఫిర్యాదు చేసినా ఇంతవరకు చర్యలు తీసుకోలేదని, చర్యలు తీసుకోవాలంటూ పుల్లంపేటకు చెందిన వైసిపి నాయకులు మారె రవికుమార్ తహశీల్దారుకు వినతిపత్రాన్ని అందజేశారు. విద్యుత్తులైను కింది భాగంలో నివాసాల మధ్యలో దుకాణం ఉండడంతో గతంలో మీకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఇటీవల కాలంలో రాజంపేట డిఎస్పి, రూరల్ సిఐలు కూడా తనిఖీలు నిర్వహించారని, వారు కూడా షాపును మార్చాల్సిందిగా ఆదేశించారని అన్నారు. గత దీపావళి రోజున తహశిల్దారుగా మీరు తనిఖీలు నిర్వహించి టపాసుల దుకాణాన్ని నివాసాలకు దూరంగా ఉంచాలని సూచించినా ఇప్పటికి 9 నెలలవుతున్నా మీ ఆదేశాన్ని దుకాణ యజమాని లెక్కలోకి తీసుకలేదని ఆదేశాలను భేఖాతరు చేస్తున్నారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పటికైనా దుకాణంపై చర్యలు తీసుకోని యెడల జిల్లా, రాష్ట్ర అధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని ఆ ఫిర్యాదులో రవికుమార్ వివరించారు.

## వాలంటరీ వ్యవస్థపై పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యలు సరికాదు

రామసముద్రం, జులై 10 ప్రభాతవార్త :



జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వారాహీయాత్రలో వాలంటరీ వ్యవస్థపై చేసిన అనుచి వ్యాఖ్యలకు తీవ్రంగా ఖండించారు. మండలంలోని వాలంటీర్లు 250 మంది నిరసన వ్యక్తం చేశారు. పేద ప్రజల కోసం మేము శ్రమిస్తూ సేవ చేస్తుండే అది ఓర్వలేకనే అనుచిత వ్యాఖ్యలకు దిగడం సరికాదన్నారు. మా వ్యవస్థ జోలికి వస్తే రాష్ట్రవ్యాప్తంగా రెండులక్షల 60వేల మంది రోడ్లపైకి రావా ల్సి ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామ వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## భూమి విషయమై ఘర్షణ

మదనపల్లెక్రైం, జులై 10 ప్రభాతవార్త:



భూమి విషయమై జరిగిన గొడవలో ఇద్దరు తీవ్రంగా గాయపడిన సంఘటన బి.కొత్తకోట మండలంలో జరిగింది. బాధితుల కథనం మేరకు మండలంలోని కాండ్లమడుగుక్రాస్‌కు చెందిన రెడ్డప్ప, వెంకటేశ్వరప్రసాద్‌లకు ఇదే ప్రాంతానికి చెందిన క్రిష్ణమూర్తికి మద్యకొంతకాలంగా భూవివాదం ఉంది. ఈనేపత్యంలో ఇరు వర్గాల వారి కేసులు కోర్టులో కొనసాగుతున్నాయి. భూములకు సంబంధించిన కేసు కోర్టులో నడుస్తుండగా క్రిష్ణమూర్తి అతని కుటుంబసభ్యులు భూమిలో ట్రాక్టర్ తో దున్నుతుండడంతో రెడ్డెప్ప, వెంకటేశ్వర్ ప్రసాద్ భార్య శాంతిప్రియ అడ్డు కొన్నారు. దీంతో క్రిష్ణమూర్తి, అతని కుటుంబసభ్యులు హరిక్రిష్ణ, వెంకటేష్, నారాయణ వారిపై దాడిచేసి తీవ్రంగా గాయపరిచారు. గాయపడిన రెడ్డప్ప, శాంతిప్రియలను కుటుంబసభ్యులు మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు విచారణ చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మూగవాడి గ్రామంలో జగనన్న సురక్ష

రామసముద్రం, జులై 10 ప్రభాతవార్త :



మండలంలోని మూగ వాడి, పెద్దకురవ పల్లెలో జగనన్న సురక్ష కార్యక్రమం సోమవారం సచివాలయ పరిధిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రత్నమ్మ, ఎంపిపి కుసుమకుమారి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజ లకు పలు అంశాలపై ఉచితంగా సర్టిఫికెట్లు అందించారు. అనంతరం పెద్ద కురపల్లె సచివాలయ పరిదిలో సర్పంచ్ రెడ్డప్పనాయుడు, ఎంపిటిసి రెడ్డప్ప, ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. గతంలో వివిధ కారణాలతో టెక్నికల్ ప్రాబ్లంతో లబ్ధిపొందని వారు తక్షణమే మార్గాలను చూపించారు. గతం లో వివిధ కారణాలతో టెక్నికల్ ప్రాబ్లంతో లబ్ధిపొందివారికి తక్షణం మార్గాలను చూపించారు. ఎమ్మెల్యే నవాజ్‌బాషా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష అనే నూతన కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సేవలు జగనన్నసురక్ష క్యాంపెయిన్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో మండలకన్వీనర్ భాస్కర్‌గౌడ్, మండల సచివాలయ రాధారెడ్డి, ఎంపిటిసి శైలజరెడ్డి, తిమ్మయ్య సర్పంచ్ గెవన్న, సుబ్బారెడ్డి, ఉదయ్ శంకర్‌రెడ్డి, ఆదినారాయణ, సృజనమూర్తి, తిప్పరాజు, ఉపసర్పంచ్ దొరబాబు, మైనార్టీ నాయకులు సర్దార్‌బాషా, కుమారస్వామి, మణి, రెడ్డివీరేగౌడు, తలారీ అమర తహశీల్దార్ దైవరాజన్, ఎంపిడిఓ నారాయణ స్వామి, డిటి శ్రీనివాసులు, ఏఈ మస్తాన్‌వల్లీ, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ఎస్‌సిసెల్ అధ్యక్షులు క్రిష్ణప్ప, కొమ్మానారాయణస్వామి సచివాలయ కన్వీనర్లు, గ్రామ వాలంటీర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రాష్ట్ర విఆర్ఓ సంఘం కోశాధికారిగా ప్రదీప్

రామసముద్రం, జులై 10 ప్రభాతవార్త :

స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో విఆర్ఓ ప్రదీప్‌కుమార్‌ను సోమవారం ఘనంగా సన్మానించారు. ఈయన విఆర్ఓ సంఘం కోశాధికారిగా ఎన్నికైనందుకు గానూ ఈ సన్మానం చేసినట్లు విఆర్ఓలు తెలిపారు. విజయవాడలో విఆర్ఓల భవనంలో జరిగిన ఎన్నికల్లో పాల్గొనగా ప్రదీప్‌కు కోశాధికారిగా ఎన్నికైయ్యారని తెలిపారు. కార్యక్రమంలో విఆర్ఓలు, విఆర్ఏలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## భూ తగాదాల్లో ఇరువర్గాలకు ఘర్షణ

మదనపల్లెక్రైం, జులై 10 ప్రభాతవార్త :

భూముల విషయంలో బందు వుల మద్య జరిగిన గొడవల్లో ఇరువర్గాల వారు కొడవళ్ళు, కర్రలతో దాడులు చేసుకొన్న సంఘటన కురబలకోట మండలంలో చోటుచేసు కొంది. మండలంలోని తెట్టు పంచా యతీ ఎగువపత్తివారిపల్లెకు చెందిన శంకర్(43), అతిన పెదనాన్న కుమారుడు కొరివివారిపల్లెకు చెందిన శివన్నల మద్య భూవివాదం నడుస్తోంది. ఈ నేపథ్యంలో శంకర్ అతని కుటుంబ సభ్యులు పొలంలో గడ్డి కోస్తుండగా శివన్న అడ్డు కొన్నాడు. దీంతో ఇరువర్గాల మద్య ఘర్షణ జరిగిన శివన్న తలపై ప్రత్యర్థి శంకర కొడవలితో దాడి చేశాడు. అడ్డువెళ్ళిన శంకర్ భార్య ఉషారాణి(35), అతని అన్న రమణప్ప(50) దాడిచేసి గాయపరిచారు. శంకర్ కుటుంబ సభ్యులు శివన్న(40) అతని కుమారుడు నారాయణస్వామి, (40)ని గాయపరిచారు. వీరందరిని కుటుంబసభ్యులు వేర్వేరుగా జిల్లా ఆసుపత్రికి తరలించారు. శంకర్ శివన్న పరిస్తితి విషమంగా ఉండడంతో తిరుపతికి తరలించారు. ముదివేడు పోలీసులు కేసు విచారణ చేస్తున్నారు.

## అంగళ్ళు బస్టాండులో పవన్‌కళ్యాణ్ దిష్టిబొమ్మ దగ్ధం

కురబలకోట, జులై 10 ప్రభాతవార్త :



జనసేన నాయకులు పవన్ కళ్యాణ్ వాలంటీర్లను అనుచిత వ్యాఖ్య లకు నిరసనగా సోమవారం అంగళ్ళు బస్టాండులో గ్రామ వాలంటీర్లు పవన్‌కళ్యాణ్ దిష్టిబొమ్మను దగ్ధంచేశారు. ఏలూరు బహిరంగసభలో వాలంటీర్లను అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని వారు ఖండించారు. తాము నిత్యంప్రజాసేవలో నిమగ్నమై చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని ఓర్వలేకనే తమపట్ల నిరాదారమైన ఆరోపణలు చేయడం, అనుచితంగా మాట్లాడడం భావ్యం కాదని వారు అన్నారు. తమ జలికి వస్తే సహించేది లేదని బేషరత్తుగా క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. కారక్రమంలో ఎంపిపి దస్తగిరి, మండల జేసిఎస్ కన్వీనర్ ఈశ్వర్‌రెడ్డి, డిఆర్ ఉమాపతిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, మధూకర్‌రెడ్డి అమానుల్లా, జాకీర్, మహబూబ్‌పీరా, సందీప్, బాబాజి పాల్గొన్నారు.

## అర్హులందరికి సర్టిఫికెట్లు

కురబలకోట, జులై 10 ప్రభాతవార్త :



జగనన్న సురక్ష కార్యక్రమంలో ధరఖాస్తు చేసుకొన్న వారందరికి వారి చెంతకే సర్టిఫికెట్లును పంపిణీ చేస్తున్నట్లు ఎంపిపి దస్తగిరిసాబ్, జడ్పిటిసి జ్యోతి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎర్రబల్లిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ నాగరత్న ఈశ్వర్ ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించారు. ప్రభుత్వం అర్హులందరికి సంక్షేమ పథకాలను మంజూరు చేసిందని తెలిపారు. ఇదివరకే అర్హులుగా ఉండి సర్టిఫికట్లు, ప్రభుత్వ పథకాలు మంజూరు కాకుంటే పేర్లు నమోదు చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో లబ్దిదారులకు 11రకాల సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ దిలీఫ్‌కుమార్, గ్రామ సెక్రటరీ శేషగిరికుమార్, హౌసింగ్ ఏఈ వెంకటరెడ్డి, గ్రామ విఆర్ఓ నాయకులు ఈశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

## రోడ్డు సమస్యను పరిష్కరించండి

### ఆర్డీఓకు వినతిపత్రం

కురబలకోట, జులై 10 ప్రభాతవార్త :



కురబలకోట మండలం గౌడ సానివారిపల్లె వద్ద వ్యవసాయ పొలాల వద్దకు వేసిన రోడ్డును ధ్వంశం చేయడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉందని సమస్యను పరిష్కరించాలని కోరుతూ సోమవారం మదనపల్లె ఆర్డీఓ ఎంఎస్.మురళికి గౌడసాని వారిపల్లె వాసులు, మట్టివారిపల్లె మాజీ సర్పం చ్ బాలక్రిష్ణా వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 902/4 68సెంట్లు గయ్యాలిగా ఉందని, రోడ్డును ధ్వంసంచేసిన వారిపై పోలీసులకు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశామని ఇంతవరకు పరిష్కరించలేదని వినతి పత్రంలో పేర్కొన్నారు. సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు.

## ప్రజల వద్దకే పౌరసేవ సర్టిఫికెట్లు

కురబలకోట, జులై 10 ప్రభాతవార్త :



ప్రజల వద్దకే పౌరసేవ సర్టి ఫికెట్లును తమ ప్రభుత్వం అంద జేస్తోం దని ఎంపిపి దస్తగిరి సాబ్, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ డిఆర్.ఉమా పతిరెడ్డి అన్నారు. సోమవారం దాదంవారిపల్లె గ్రామ సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో సర్టి ఫికెట్లు పొందాలంటే కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరిగి అలసిపోయేవారు. ప్రస్తుతం అలా కాకుండా వారివద్దకు 11రకాల పౌరసేవ సర్టిఫికెట్లును అందజేసు్తన్నామని తెలిపారు. కార్యక్రమంలో ప్రజలకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్య క్రమంలో తహశీల్దార్ భీమేశ్వర్‌రావు, ఎంపిడిఓ దిలీప్ కుమార్, గ్రామ సెక్రటరీ రామప్ప, మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్ర శేఖర్‌రెడ్డి, ఆర్‌బికే ఛైర్మెన్ శివశంకర్‌రెడ్డి, వక్ఫ్‌బోరు మెంబర్ పజురుల్లా, రాజ శేఖర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, సచివా లయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ హాస్టల్‌కు తల్లిదండ్రుల వితరణ

తంబళ్లపల్లె, జులై 10, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండల కేంద్ర సమీపంలోని మోడల్ స్కూల్ బాలికల హాస్టల్‌కు బాలికల తల్లిదండ్రులు వంట సామగ్రి వితరణ చేశారు. సోమవారం మోడల్ స్కూలు బాలికల హాస్టల్‌లో హాస్టల్ విద్యార్థులు మండలంలోని కొటాలకు చెందిన చెంచమ్మ తండ్రి లక్ష్మీనారాయణ, మస్తానమ్మ తండ్రి రామాంజుల ఆధ్వర్యంలో వారే స్వచ్ఛందంగా సొమ్ము వసూలు చేసి సుమారు రూ.40వేలు విలువ చేసే వంట సామగ్రి మోడల్ స్కూలు ప్రిన్సిపల్ హేమంత్‌కుమార్‌కు అందజేశారు. హాస్టల్‌లోనే తాగునీటి ఆర్ఓ వాటర్ ప్లాంట్‌ను మరమ్మతులు చేయించారు. ఈ విషయమై ప్రిన్సిపల్ మాట్లాడుతూ బాలికల తల్లిదండ్రులు అందించిన సహకారంతో ప్రతి ఒక్కరికి స్పూర్తిదాయకమని అభినందించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

వేంపల్లె, జూలై 10, ప్రభాతవార్త



గర్భిణులు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని వైద్యాధికారిణి సుజాత సూచించారు. కొండాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన గర్భిణులను వైద్యాధికారిణి సుజాత పరీక్షించి సలహాలు ఇచ్చారు. గర్భవతులందరు ప్రభుత్వ ఆసుపత్రులు ప్రసవించడం మంచిదని, సురక్షితమైనదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈవోలు బాల నరసింహులు, ధనలక్ష్మి, సూపర్‌వైజరు రాము, ఫార్మసిస్టు, స్టాఫ్‌నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్ ప్రసన్న పాల్గొన్నారు.

## శ్రీనిధి ద్వారా రూ.2.87 కోట్ల రుణాలు

### - శ్రీనిధి మేనేజర్ అమరావతి

తంబళ్లపల్లె, జులై 10, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె నియోజకవర్గంలో మూడు మండలాల్లోని మహిళా సంఘాలకు ఎలాంటి పూచీ కత్తు లేకుండా రూ.2.87 కోట్లు వారి జీవనాధారం కోసం రుణాలు పంపిణీ చేస్తున్నట్లు శ్రీనిధి మేనేజర్ అమరావతి తెలిపారు. సోమవారం ఆమె ఐకేపీ కార్యాలయంలో తంబళ్ల పల్లె మండలంలోని పలు మహిళా సంఘాలకు రూ.30లక్షల రుణాలు మంజూరు చేసి వాటిని పాడి ఆవుల పెంపకం, గొర్రెల పెంపకం, చిన్న చిన్న వ్యాపారాలు చేసుకోవడానికి పెట్టుబడి పెట్టి సకాలంలో తిరిగి చెల్లించాలని కోరారు.

## పవన్ వ్యాఖ్యలపై ఆగ్రహం

వేంపల్లె, జూలై 10, ప్రభాతవార్త ః



వాలంటీరు వ్యవస్థపైన జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ సోమవారం వేంపల్లె నాలుగు రోడ్ల కూడలిలో సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు పవన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు పరచడంలో వాలంటీర్ల వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ఒంటరి మహిళలు, వితంతువుల వివరాలు సేకరించి సంఘ విద్రోహ శక్తులకు వాలంటీర్లు సమాచారం ఇస్తున్నారని పవన్‌కళ్యాణ్ ఆరోపణలు చేయడం సరికాదన్నారు. పేదలకోసం నిస్వార్థంగా సేవచేస్తున్న వాలంటీర్ల సేవలు కనిపించడం లేదా అని వారు ప్రశ్నించారు. వాలంటీర్ల వ్యవస్థను నిర్వీర్యం చేయాలని పవన్ కల్యాణ్ చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పవన్‌కళ్యాణ్ బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు నాగేష్, బ్రహ్మానందకుమార్, వాలంటీర్లు రవి, గౌస్‌బాషా, సుబ్బయ్య, మౌలాలి, మునికుమార్, జగదీష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం వై.ఎస్.జగన్‌కు వినతి అందించిన కార్పొరేటర్ షేక్ ఆరీపుల్లా

కడప కార్పొరేషన్, జులై 10, ప్రభాతవార్త:



హలీమా సాదియా గర్ల్స్ ఆర్ఫ నేజ్ అనాథ శరణాలయ స్థలానికి రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాల్సిందిగా సీఎం వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డికి 28వ డివిజన్ కార్పొరేటర్ షేక్ ఆరీఫుల్లా బాషా విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం కడప నగర పర్యటనకు విచ్చేసిన సీఎం వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డికి ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా కడప మేయర్ సురేష్ బాబుతో కలిసి వినతిపత్రాన్ని అందించారు. ఈ సమస్యను గురించి సీఎంకు వివరించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన సీఎం వైఎస్.జగన్ ఈ విషయాన్ని పరిశీలించి తగు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టరును ఆదేశించారు. అనంతరం కార్పొరేటర్ షేక్ ఆరీఫుల్లా బాషా మాట్లాడుతూ మామిళ్లపల్లె రింగు రోడ్డు పక్కన ఉన్న హలీమా సాదియా గర్ల్స్ ఆర్ఫనేజ్ అనాథ శరణాలయానికి 4 ఎకరాల స్థలాన్ని అప్పటి ఉమ్మడి ఏపీ సీఎం వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి 2009 లోనే కేటాయించారని శంకుస్థాపన కూడా చేశారని గుర్తు చేశారు. అడ్వాన్స్ పొసిషన్ ఆర్డర్ కూడా ప్రభుత్వం ఇచ్చిందని పేర్కొన్నారు.

## తంబళ్లపల్లె ఎంఆర్‌సీగా రమేష్

తంబళ్లపల్లె, జులై 10, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండల రీసోర్స్ కోఆర్డినేటర్‌గా రమేష్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఉదయం ఆయన ఎంపీడీవో సురేంద్రనాథ్‌కు నియామక పత్రాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మండలంలో స్వచ్ఛ భారత్‌లో భాగంగా స్వచ్ఛమైన తాగునీరు, పారిశుధ్యం మెరుగుకు సచివాలయాల పరిధిలోని పారిశుద్ధ్య పనులపై మండలంలోని సచివాలయ అధికారులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీల సహకారంతో కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సురేంద్రనాథ్, ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డికి రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## వైసిపి పాలన అవినీతిమయం టిడిపిని ఆదరించండి

### తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి కిషోర్‌కుమార్‌రెడ్డి

గుర్రంకొండ, జులై 10, ప్రభాతవార్త



వైఎస్ఆర్‌పార్టీ పాలన పూర్తిగా అవినీతిమయంలో కూరికు పోయిందని అందుకు తెలుగుదేశంపార్టీని ఆదరించాలని కోరారు. సోమవారం మండలంలోని తరిగొండ నుండి ఎల్లుట్ల వరకూ బస్సుయాత్రలో ఆయన పాల్గొన్నారు. బస్సుయాత్ర అనంతరం ఎల్లుట్లలో సాయంత్రం 4గంటల ప్రాంతంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లుట్లగ్రామం శీలం వారిపల్లి రచ్చబండ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ నాలుగు సంవత్సరాలలో ఏమి అభివృద్ధి చేశారో ప్రజలకు చెప్పాలని అన్నారు. ప్రస్తుత పాలనలో అవినీతి, భూకబ్జాలు, లంచగిండితనం, నిత్యావసర సరుకుల ధరలు పెరుగుదల,వంటివి పెరిగిపోయాయని అన్నారు. రాబోవు ఎన్నికలలో డబ్బులు ఎరచూపి అధికారంలోకి రావాలని చూస్తున్న వైసిపికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. ఎల్లుట్లలో సర్పంచ్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో బస్సుయాత్ర, రచ్చబండ కార్యక్రమం జరిగింది. ఈ బస్సు యాత్రలో తెలుగుదేశంపార్టీ యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల ఉపాధ్యక్షులు ఎమ్ఎల్ఎన్ మూర్తిరావు, మండల అధ్యక్షులు నాయిని జగదీష్‌కుమార్, మాజీ సింగిల్‌విండ్ అధ్యక్షులు మహాత్మారెడ్డి, సర్పంచ్ లలిత, నాయకులు సుంకర శేకర్, శెట్టివారిపల్లి టిడిపి యూనిట్ ఇన్‌ఛార్జి బరినేపల్లి అనిల్‌కుమార్, క్లస్టర్ ఇన్‌ఛార్జి యస్. మురళీకృష్ణ, వెంకటరమణ, వాసు, ప్రదీప్‌చంద్, శ్రీనివాసులు, రామక్రిష్ణ, రాఘు, మల్లయ్య, కిరణ్‌కుమార్, సుధాకర్, ప్రభాకర్, నెరుసుపల్లి భయారెడ్డి, మాజీ సర్పంచ్ యన్. రెడ్డెప్పరెడ్డి, యస్. వెంకటరమన, శ్రీరాములు, చలమారెడ్డి, నాయకులు, తెలుగుదేశం కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో కౌన్సెలింగ్‌కు స్పందన

వైవీయూ జులై 10, ప్రభాతవార్త:



కడప నగరంలోని డాక్టర్ వైయస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయంలో ప్రవేశాలకు సోమవారం నిర్వహించిన కౌన్సెలింగ్ ప్రక్రియకు విద్యార్థుల నుంచి స్పందన లభించింది.(ఏడీసెట్-23) కమిటీ ఛైర్మన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య బి.అంజనేయ ప్రసాద్, (ఏడీసెట్-23) కన్వీనర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్,ఆచార్య సురేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ ప్రక్రియ జరిగింది. ఆర్ట్ అండ్ డిజైన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏడీసెట్)- 2023కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ప్రవేశాలు కల్పించారు. క్యాంపస్ లో హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేసి విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా కౌన్సెలింగ్ నిర్వహించారు.సోమవారం ఒక్క రోజే 60 మంది పైగా విద్యార్థులు ప్రవేశాలు పొందారు. బీఎఫ్ఏలో పెయింటింగ్, ఫొటోగ్రఫీ, ఇంటీరియర్ డిజైన్, యానిమేషన్, అప్లైడ్ ఆర్ట్, శిల్పం కోర్సుల్లో ప్రవేశాలు కల్పించారు. ప్రవేశాల ప్రక్రియను రిజిస్ట్రార్,ఏడీ సెట్-23 కన్వీనర్ ఆచార్య ఈ.సి. సురేంద్రనాథ్ రెడ్డి పర్యవేక్షించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కొందరు అభ్యర్థులు కొన్ని రకాల ధృవీకరణ పత్రాలు తీసుకు రాకపోవడంతో వారికి కొంత సమయం ఇచ్చి వెసులుబాటు కల్పించారు. అనంతరం ప్రవేశా లు పొందిన విద్యార్థులకు ప్రవేశ పత్రాలను అధికారులు అందజేశారు. కాగా రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి విద్యార్థులు ప్రవేశాల కోసం రావడం విశేషం. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, యూనివర్సిటీలో విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతస్థాయిలో ఉండాలని యూనివర్సిటీ అధికారులు విద్యార్థులకు సూచించారు. ఈ ప్రక్రియలో వైవీయూ సహ ఆచార్యులు ప్రొఫెసర్ వై. సుబ్బరాయుడు, ప్రొఫెసర్ ఎ. చంద్ర శేఖర్,డిప్యూటీ రిజిస్టర్ రాజేష్ కుమార్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## స్థల వివాదంపై పరిశీలించిన ఎమ్మార్వో, ఎస్ఐ

వీరబల్లి జులై 10, ప్రభాతవార్త:



మండలంలోని వంగి మల్ల గ్రామంలో పెద్దూరు కాస్వాలో వందల సంవత్సరాల నాటి ఎల్లమ్మ గుడి దగ్గర స్థల వివాదం జాతర జరపడా నికి అభ్యంతరం చేస్తున్న వారిపై ఎమ్మార్వో తులసమ్మ. ఎస్సై చంద్రమోహన్ పరిశీలించారు. ఈ సదర్భంగా వారు గ్రామస్తులతో మాట్లాడారు. గ్రామస్తులు చెప్పినప్పటికీ అతను వినలేదని వారు చెప్పారు. స్థల వివాదా నికి కారణమైన అతను తాను చాలా సంత్సరాల నుండి కొట్టం వేసుకున్నానని తనకు తెలిపా రన్నారు. తసిల్దర్, యస్ ఐ ఆ స్థలానికి ప్రత్యామ్నాయంగా స్థలము ఇస్తాన న్నప్పటికీ అతని వినలేదని అంటున్నారు. ఈ తరుణంలో గ్రామస్తులు, అధికారులు చెప్పినప్పటికీ కొట్టం వేసుకున్న అతను వినకపోవడం చాలా దారుణం అన్నారు. వేరే దగ్గర ఆతనికి ఇంటికి స్థలం ఇస్తామని చెప్పినప్ప టికీ కూడా వినకపోవడం. ఆచర్యం కలిగిస్తున్నది అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ విఆర్ఓ హేమాద్రి రెడ్డి. వీఆర్ఏ లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వారసత్వ సంపదను కాపాడాలి

కడప వైద్యవిభాగం, జులై 10, ప్రభాతవార్త:



కడప నగర దిశా పోలీసు స్టేషన్ వద్ద ఉన్న పురాతనమైన మినార్ ను పాత మున్సిపల్ కార్యాలయంలో ఉన్న చరిత్ర గల జాతీయ స్థూపాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత నగరపాలక సంస్థకు ఉందని కడప నగర టీడీపీ సిటీ ఉపాధ్య క్షుడు కొండా సుబ్బయ్య అన్నారు. సోమవారం దిశా పోలీసు స్టేషన్ వద్ద ఉన్న చరిత్రాత్మకమైన మినార్‌ను పాత మున్సిపల్ ఆఫీస్ వద్ద ఉన్న స్థూపాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాక ముందు పాత మున్సిపల్ ఆఫీసు వద్ద ఉన్న స్థూపం నుంచి రక్షణ గోడలు నిర్మించి దాన్ని అలంకరణ చేసి దిశ పోలీసు స్టేషన్ దగ్గర శిథిలావస్థలో ఉన్న మినార్ చుట్టుపక్కల ఉన్న చెట్లను తొలగించి మరమ్మ తులు చేయించి రంగులు వేయించాలని కడప గత చరిత్ర ఈతరం వారికి తెలియ జేయుటకు ఇలాంటి పురాతనమైన వారసత్వ సంపదను కాపాడాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక అభిమానులు, నగర ప్రముఖులు, రాయల్ అబ్దుల్ కరీముల్లా, షామీర్, అబ్దుల్ బాషా పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు మానుకోవాలి

కడప వైద్యవిభాగం, జులై 10, ప్రభాతవార్త:



సీఎం కడప జిల్లా పర్యటన సందర్భంగా అక్రమంగా అరెస్టు చేసిన టీఎన్ఎస్ఎఫ్ కడప పార్లమెంటు ఉపాధ్యక్షులు భరత్‌కుమార్, డీవైఎఫ్ఐ నగర కార్యదర్శి ఓబులేసు, సీపీఐ నగర నాయకులు సుబ్బరాయుడును తాలూకా పోలీసు స్టేషన్‌లో సోమవారం టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ అరెస్టులు తగదని హితవు పలికారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో అమీర్‌బాబు

కడప వైద్యవిభాగం, జులై 10, ప్రభాతవార్త:



జమ్మలమడుగు మార్వాడీవీధి చాంద్ బాషా సోదరుడు వివాహానికి సోమ వారం కడప తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కడప నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్, కడప నగర ఉపాధ్య క్షులు కొండా సుబ్బయ్య, కడప తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంక టేష్ యాదవ్, 47వ డివిజన్ ఇన్‌ఛార్జి కొండ్రెడ్డి జనార్ధన్‌రెడ్డి, 6వ డివిజన్ ఇన్‌ఛార్జి వరదా కిరణ్‌కుమార్ యాదవ్, 5వ డివిజన్ ఇన్‌ఛార్జి బండి జయశేఖర్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు నాదెండ్ల దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్ పేరుతో అన్నదానం చేయడం అభినందనీయం

### టిడిపి సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర వేణుగోపాల్

ప్రొద్దుటూరు, జులై 10, ప్రభాతవార్త:



ప్రొద్దుటూరు పట్టణం లో రాష్ట్ర టిడిపి నాయకులు సీఎం సురేష్ నాయుడు ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ పేరుతో నిరుపేదల ఆకలి తీర్చేందుకు అన్నదానం చేయాలన్న ఆలోచన అభినందనీయమని బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర వేణుగోపాల్ పేర్కొన్నారు. కూడు, గూడు, గుడ్డ అనే స్వర్గీయ ఎన్టీఆర్ నినాదాన్ని అక్షరాల అమలు చేసేందుకు నారా చంద్రబాబునాయుడు సంకల్పంతో గత టిడిపి పాలనలో అన్న క్యాంటీన్‌లు ఏర్పాటు చేశారన్నారు. కానీ వైసిపి ప్రభుత్వం అర్ధాంతరంగా మూసివేశారన్నారు. చంద్రబాబు స్ఫూర్తిగా టిడిపి రాష్ట్ర నాయకులు సీఎం సురేష్‌నాయుడు రోజా 2000 మందికి పైగా ప్రజ లకు రుచికరమైన ఆహారం అందించడమే కాకుండా బిమొబైల్ క్యాంటీన్‌బి ద్వారా కూడా రెండు వాహనాలను ఏర్పాటు చేసి పేదప్రజలకు ఉచితంగా భోజ నం అందించడం అభినందనీయమన్నారు. టిడిపి బీసీ సెల్ ఆధ్వ ర్యంలో ఆయనను ఘనంగా సత్కరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి దేవాంగ సాధికారిక సమితి జిల్లా కన్వీనర్ అంపావతిన నాగ సుబ్బ రాయుడు జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు గోమేధికమ్ సుదర్శన్, జిల్లా బిసి సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి పి. సత్యసాయి సుబ్బరాజు, 37వ వార్డు టిడిపి ఇన్చార్జ్ ఎల్లేష్, నియోజకవర్గ సిబిఎన్ ఆర్మీ ఇన్చార్జ్ వెంకటసుబ్బయ్య, నంద మూరి యువసేవాసమితి కార్యవర్గసభ్యులు డా.మచ్చా నాగభూషణం, అక్బర్ సద్దాం, నాయకులు ఆర్.మహేష్ కుమార్,లీలాప్రసాద్,మునిస్వామి పాల్గొన్నారు.

## ఎస్సీ బాలికల వసతిగృహంలో స్టేషనరీ పంపిణీ



బ్రహ్మంగారి మఠం, జూలై 10 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఎస్సీ బాలికల వసతిగృహంలో విద్యార్థినులకు ప్రభుత్వం నుండి 11 రకాల స్టేషనరీ మెటీరియల్ వార్డన్ విజయమ్మ ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విద్యా శాఖ అధికారి పుల్లయ్య హాజరై ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రభుత్వ వసతిగృహంలో చదువుతున్న ప్రతి పేద విద్యార్థులకు 11 రకాల వస్తువులను పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మలా దేవి మాట్లాడుతూ పేద విద్యార్థులను గుర్తించి స్టేషనరీ అందించడం పిల్లలకు ఎంతో ఉపయోగకరం అని, అలాగే పిల్లలకు కావలసిన బట్టలు, బెడ్‌షీట్లతో పాటు విద్యకు సంబంధించిన అన్ని వస్తువులను కూడా ప్రభుత్వమే అందిస్తుందని, ప్రతి ఒక్క విద్యార్థిని బాగా చదువుకొని ఇటు వసతిగృహ వార్డన్లకు, గురువులకు, అటు తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు లెక్కల కొండారెడ్డి, హాస్టల్ సిబ్బంది, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## అస్తవ్యస్థంగా 13వ వార్డులో రహదారులు

(మొదటి పేజీ తరువాయి)

చేయాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.

**సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలి :**



13వ వార్డులో నూతనంగా సీసీ రోడ్లను ఏర్పాటు చేయాలి. ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి 13వ వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, అయితే ఇప్పటికి ఏండ్లు గడుస్తున్నా 13వ వార్డుపై కనీసం సీసీ రోడ్లు కూడా వేయకపోవడం బాధాకరం. ఇప్పటికైనా నాయకులు, అధికారులు స్పందించి వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వసతులు కల్పించాలి.

- కాట్రాజు, 13వ వార్డు.

**12వ వార్డులో అధికంగా తిరుగుతున్న పందులను దూరంగా తరలించాలి:**



మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో పందులు అధికంగా తిరుగుతూ ఇళ్లలోకి సంచరిస్తున్నాయని, అలాగే వార్డులో ఎక్కడ చూసినా గుంతలమయంగా రహదారులు ఉన్నాయని, వర్షాలు పడినపుడు రోడ్లపైన నీరంతా స్తంభించి రాత్రి సమయంలో దోమల వ్యాప్తితో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. మున్సిపల్ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి 12వ వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటుచేసి రోడ్లపై అధికంగా తిరుగుతున్న పందులను ఊరి బయటికి తరలించాలి.

- సింగంశెట్టి వెంకట సుబ్బయ్య, 12వ వార్డు వాసి.

## ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

**- మార్కెట్ యార్డు సెక్రటరి మారెళ్ళ నాగిరెడ్డి**



విద్యా సామాగ్రి అందజేస్తున్న మార్కెట్ యార్డు సెక్రటరి నాగిరెడ్డి

గోపవరం, జూలై 10 ప్రభాతవార్త :

గోపవరం మండలంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సోమవారం వ్యవసాయ మార్కెట్ యార్డు సెక్రటరి మారెళ్ళ నాగిరెడ్డి సహకారంతో కళాశాలలోని విద్యార్థినులకు నోట్ పుస్తకాలను వితరణ చేయడం సంతోషకరమని పాఠశాల హెచ్ఎం జె.నాగమణి, తెలుగు ఉపాధ్యాయులు పైడి నాగసుబ్బయ్య, ఇంగ్లీష్ ఉపాధ్యాయులు ఎన్.శివ కుమార్, గణితం ఉపాధ్యాయులు నాగ సుదాకర్‌రావు, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు సత్యానందరెడ్డి, రసాయన శాస్త్ర ఉపాధ్యాయులు ఈశ్వరయ్య అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మార్కెట్ యార్డు సెక్రటరి నాగిరెడ్డి, అడ్వకేట్ పత్తి నాగేంద్ర ప్రసాద్, చెన్నంపల్లె పాఠశాల హెచ్ఎం పబ్బతి చక్రపాణి, మారెళ్ళ లోకేశ్వర్ రెడ్డి హాజరై, వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఇష్టపడి కష్టపడి చదివి మంచి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. విద్యతో పాటు విద్యార్థులకు అవసరమైన మౌళిక వసతులు కూడ ప్రభుత్వం కల్పిస్తుందని, విద్యార్థులందరు కూడా ఇంటర్మీడియేట్ నుండి కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాలను నెరవేర్చుకునే దిశగా ముందుకు పోవాలన్నారు. అప్పుడే చదువు నేర్పిన గురువులకు, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకువచ్చిన వారవుతారన్నారు. గోపవరంలో మొదటిసారిగా ఇంటర్మీడియేట్ జూనియర్ కళాశాల మంజూరు కావడం ఈ ప్రాంతంలోని విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం అని, కావున ప్రతి విద్యార్థి కళాశాలలో చేరి ఉజ్వల భవిష్యత్తుకు నాంది పలకాలన్నారు. అనంతరం విద్యా సామాగ్రి పంపిణీకి సహకరించిన మారెళ్ళ నాగిరెడ్డికి శాలువా కప్పి పలువురు ఉపాధ్యాయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. 10వ తరగతిలో మంచి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అడ్వకేట్ పత్తి నాగేంద్ర ప్రసాద్ ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని, ఇంటర్మీడియేట్‌లో కూడా మంచి ఉత్తమ ఫలితాలు సాధిస్తే మరోసారి ఇంటర్ విద్యార్థులకు కూడా మంచి బహుమతులను తాము అందజేస్తామని విద్యార్థులకు వారి అమూల్యమైన సలహాలు, సూచనలు ఇచ్చారు.

## ముఖ్యమంత్రి ఆశయాలను నెరవేర్చండి

**ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు**



రైల్వేకోడూరు రూరల్, జులై 10 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాఠశాలల విద్యాభివృద్ధిపై ప్రత్యేక ప్రణాళికను రూపొందించారని, అందుకు సంబంధిత విద్యాశాఖాధికారులు ముఖ్యమంత్రి రూపొందించిన విద్యా ప్రణాళికను సంబంధిత అధికారులు వాటిపై ప్రత్యేక శ్రద్ధను కనబరచాలని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆదేశించారు. ముఖ్యంగా నాడు నేడు, విద్యాదీవెనతో పాటు చిన్నారులకు ఏర్పాటు చేస్తున్న అల్పాహారంపై అధికారులు స్పందించి వాటిని చిన్నారులకు పెడుతున్నారా లేదా? అన్నవాటిపై సంబంధిత అధికారులు శ్రద్ధను కనబరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వేకోడూరు ఉప మండలాధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, ఎంపిడిఒ ఎ.జాషువా, ఎంఇఒ రామయ్య, పలువురు విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



వై.ఎస్.ఆర్. సిపి ప్రచార కమిటి అధ్యక్షులు, శివశివాని హైస్కూల్ డైరెక్టర్ వీరబల్లి నాగేంద్రా రెడ్డి ముఖ్యమంత్రితో కరచాలనం చేస్తున్న దృశ్యం. అలాగే స్కూల్ విద్యార్థులు పూలతో స్వాగతం పలికారు.



## డిజిటల్ విద్యా బోధనతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

**డిప్యూటి డిఇఒ వరలక్ష్మీ**




ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న డిప్యూటి డిఇఒ వరలక్ష్మీ, పాల్గొన్న ఉపాధ్యాయులు

రాజంపేట అర్బన్, జులై 10 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను పోటీ ప్రపంచంలో ఏ స్థాయిలోనైనా విద్యాపరంగా పోటీ పడేలా తీర్చిదిద్దేందుకే డిజిటల్ విద్యను ప్రారంభించినట్లు డిప్యూటి డిఇఒ వరలక్ష్మీ పేర్కొన్నారు. సోమవారం స్థానిక అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో డిజిటల్ ఎడ్యుకేషన్‌పై రాజంపేట డివిజన్‌లోని విద్యార్థులకు 6 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాటాడుతూ రాజంపేట, రైల్వేకోడూరు, పుల్లంపేట, ఓబులవారిపల్లె, చిట్వేలి, పెనగలూరు, సుండుపల్లె, వీరబల్లె మండలాల్లోని ఉపాధ్యాయులు 1200 మందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినులను గ్లోబెల్ సిటిజన్స్‌గా తయారు చేసేందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బైజూస్ కంటెన్స్ అందించేందుకు ఈ లెర్నింగ్‌పై విద్యార్థులకు ఉత్తమ విద్యాబోధన చేసేందుకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఇందులో కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులను ఖర్చు చేస్తుందన్నారు. అధునాతన సాంకేతిక పద్ధతుల ద్వారా విద్యనభ్యసించేందుకు నిర్ణయించి అందుకు ఉపాధ్యాయులను కూడా సన్నద్ధం చేసేందుకే ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు శిక్షణ కార్యక్రమంలో సాంకేతిక విద్యా పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని విద్యార్థులకు సరళంగా బోధించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటిఎస్ వైస్ ఛైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, రాష్ట్ర పరిశీలకులు ఎస్.రహమాన్, ఎంఇఒ కె.రఘునాథ్‌రాజు, పి.సుబ్బరాయుడు, ఆర్గనైజర్లు వై.సుబ్రమణ్యం రాజు, జి.ఆదినారాయణరెడ్డి, ఎఎస్ఒ కె.నాగేంద్రరెడ్డి, డిఎన్ఒ సి.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పవన్‌కళ్యాణ్ దృష్టికి వరదబాధితుల సమస్యలు

**జనసేన అసెంబ్లి ఇన్‌ఛార్జి మలిశెట్టి వెంకటరమణ**



రాజంపేట అర్బన్, జులై 10 ప్రభాతవార్త

అన్నమయ్య ప్రాజెక్టు ఎర్త్‌డ్యాం కొట్టుకుపోయి సర్వస్వం కోల్పోయిన వరద బాధితుల సమస్యల పరిష్కారానికి జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకుపోతామని పార్టీ అసెంబ్లి ఇన్‌ఛార్జి మలిశెట్టి వెంకటరమణ పేర్కొన్నారు. సోమవారం ఆయన వరద బాధిత గ్రామాలైన పులపత్తూరు, మందపల్లె గ్రామాల్లో పర్యటించారు. వరద బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా వరద బాధితులు రాష్ట్ర ప్రభుత్వం తమను ఆదుకోవడంలో విఫలమైందని చెప్పినట్లు మలిశెట్టి పేర్కొన్నారు. కనీసం ఇళ్ల నిర్మించేందుకు కూడా ఒకటిన్నర సంవత్సరం కావస్తున్నా దిక్కులేని పరిస్థితి ఉందని ఆవేదనతో చెప్పారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వరద బాధితులకు ఏమాత్రం అన్యాయం చేసినా జనసేనాని దృష్టికి తీసుకుపోయి న్యాయం చేస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాటాల రామయ్య, భాస్కం పంతులు, పోలిశెట్టి శ్రీనివాసులు, గోపి, చౌడయ్య, శిరీషా, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## అతిగా మద్యం సేవించి వ్యక్తి మృతి



మృతిచెందిన పల్లపు నాగార్జున

పుల్లంపేట, జులై 10 ప్రభాతవార్త

పుల్లంపేట మండల కేంద్రంలోని ఎస్‌బివిడి సభ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో అతిగా మద్యం సేవించి వ్యక్తి మృతిచెందినట్లు తెలిసింది. ఈ వ్యక్తి మండల పరిధిలోని దిగువపల్లెకు చెందిన నాగార్జునగా పలువురు పేర్కొంటున్నారు. అతిగా మద్యం సేవించిన వ్యక్తి పుల్లంపేట మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల మైదానంలో సోమవారం రాత్రి మృతి చెందాడని పేర్కొంటున్నారు. అయితే ఇదే ప్రాంతంలో మరో వ్యక్తి కూడా మృతి చెందాడని పలువురు పేర్కొనడం జరిగింది. పుల్లంపేట పోలీసులను ఈ విషయమై విచారించగా గత కొన్ని రోజులుగా కిడ్నీలు చెడిపోవడంతో మనస్తాపానికి గురై విపరీతంగా మద్యం సేవించినట్లు, అనారోగ్యం వల్ల మృతిచెందినట్లు నాగార్జున కుటుంబీకులు తెలి పారని వివరించారు. మొత్తం మీద ఎస్‌బివిడిసభ క్రీడా మైదానంలో సోమవారం చీకటిపడే సమయానికి ఇద్దరు వ్యక్తులు మృతిచెందడం ఈ విషయం మండలంలో దావానంలా వ్యాపించడంతో పలువురు అవాక్కయ్యారు. మద్యం సేవించి మృతిచెందడంపైన మంగళవారం పూర్తి వివరాలు బయటకు రావాల్సి ఉంది.

## జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల ధృవీకరణ పత్రాలు

**7వ వార్డులో 358 మందికి ధృవీకరణ పత్రాలు**

**- మున్సిపల్ ఛైర్మెన్ రాజగోపాల్ రెడ్డి**



బద్వేలు అర్బన్, జులై 10 ప్రభాతవార్త :

ప్రజా సమస్యలను ప్రజా సంకల్ప యాత్రలో తెలుసుకున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల ముంగిటకే ప్రభుత్వ పథకాలు చేరేలా చేపట్టిన సచివాలయ వ్యవస్థ ఇతర రాష్ట్రాలలో ఎక్కడా లేని విధంగా విశేష స్పందన లభించిందని మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, కన్వీనర్ ఈగ యద్దారెడ్డి అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని దూదేకుల వీధి సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని వార్డు కౌన్సిలర్ గానుగపెట సమత, వార్డు ఇన్‌ఛార్జ్ గానుగపెంట రమేష్ బాబు, వార్డు అడ్మిన్ కేశవరెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించారు. సచివాలయ పరిధిలోని వివిధ రకాల ధృవీకరణ పత్రాలకు 358 మంది ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలను మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, కన్వీనర్ యద్దారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఉచితంగా ప్రజలకు సచివాలయం ద్వారా ఇవ్వడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఐఐసి డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ ఆర్ఐ షేక్ ఖాజా హుస్సేన్, సచివాలయం ఎడ్యుకేషనల్ సెక్రటరీ ఉమా మహేశ్వరి, శానిటేషన్ సెక్రటరి శ్రీనివాసులు, ప్లానింగ్ సెక్రటరి విజయ్, అమ్యునిటీ సెక్రటరి సుధాకర్ రెడ్డి, మహిళా పోలీసు గౌహర్‌లాల్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వంను చాటుకున్న సిఐ లింగప్ప



రాయచోటి, జులై 10ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణ శివారులోని గొర్లముదివీడు క్రాస్ రోడ్డు వద్ద బెంగళూరు-కడప జాతీయ ప్రధాన రహదారిపై ద్విచక్ర వాహనం అదుపు తప్పి బోల్తా పడింది. మదనపల్లెకి చెందిన జగన్నాథం తన భార్య కలిసి ద్విచక్ర వాహనంలో సోమవారం మదనపల్లి నుండి రాయచోటికి వస్తుండగా మార్గమధ్యంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో జగన్నాథం అనే వ్యక్తికి తీవ్రంగా గాయపడి రోడ్డుపై పడి ఉండగా విధుల్లో భాగంగా చిన్నమండెం నుండి రాయచోటికి వెళ్తున్న రాయచోటి రూరల్ సిఐ లింగప్ప గమనించి వెంటనే తన పోలీసు వాహనాన్ని ఆపి గాయపడ్డ జగన్నాథంను తాను ప్రయాణిస్తున్న పోలీసు వాహనంలోనే హుటాహుటిన రాయచోటి ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లి ఆసుపత్రిలో చేర్పించి మానవత్వంను చాటుకున్నారు. సకాలంలో స్పందించి తీవ్రంగా గాయపడ్డ క్షతగాత్రుడిని ఆసుపత్రిలో చేర్పించి ఓ ప్రాణాన్ని కాపాడిన సిఐ లింగప్పను పలువురు అభినందించారు. సిఐ గతంలో కూడా ఎన్నో ప్రమాదాలు జరిగినప్పుడు కాపాడిన సంఘటనలు అనేకం ఉన్నాయి.

## దళితుల భూ సమస్యలు పరిష్కారం కోసం విన్నపం



పీలేరు, జూలై 10ప్రభాతవార్త:

దళితుల భూ సమస్యలు పరిష్కారం కోసం ఇంకెన్నాళ్లు ఆఫీసుల చుట్టూ తిరగాలని అన్నమయ్య జిల్లా పీలేరు మండలం ఎర్రగుంట పల్లె గ్రామ పంచాయతీ ముదుపుల వేముల హరిజనవాకు చెందిన చీకటి పల్లె శంకరయ్యకు సంబంధించిన ఎర్రగుంటపల్లె గ్రామ దాఖల సర్వే నెంబరు 562-2 ఖాతా నెంబరు 209 విస్తీర్ణం50 సెంట్లు పుంజ భూమి కలదు ఇదే గ్రామానికి చెందిన కొందరు అగ్రకులస్తులు కబ్జాచేసి వాణిజ్య సముదాయం నిర్మించడం జరిగింది. ఈవిషయమై గత నెల 24వ తేదీ, 30వ తేదీ దళితుల భూ సమస్య దళితుల గోడును తహాశీల్దారు కి సవినయంగా విన్నవించడం జరిగింది. ఇంతవరకు ఎలాంటి న్యాయం జరగలేదు పలుమార్లు తహాశీల్దారు ఆఫీసు చుట్టూ తిరుగు తున్నా మాకు ఎలాంటి న్యాయం జరగలేదు. తహాశీల్దారు స్పందిస్తూ సోమవారం రివ్యూ సమావేశం జరుపుతున్నామని మీసమస్యకు పరిష్కారం చూపిస్తామని మండల సర్వేయర్, వీఆర్ఓతో సమగ్ర నివేదికతో సమస్యను పరిష్కరిస్తామని బాధ్యుడైన శివ సాయికి మాలమహానాడు ఐక్యవేదిక, సంఘ సభ్యులకు తెలియపరిచారు. సమస్యను పరిష్కరించని యడల త్వరలో భవిష్యత్‌కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. కార్యక్రమంలో గుర్రం నారాయణ వెంకటరమణ, మహేష్, రమేష్, ఐక్యవేదిక మండల అధ్యక్షులు పురుషోత్తం, భాను, రామచంద్రయ్య, నాగరాజ,రమణ, శివసాయి పాల్గొన్నారు.

## నందిమండలంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం



పెండ్లిమర్రి, జులై 10, ప్రభాతవార్త:

పెండ్లిమర్రి మండలం నందిమండలం గ్రామంలో సోమవారం భవిష్యత్తుకు గ్యారెంటీ తెదేపా కార్యక్రమాన్ని నిర్వహించారు. కమలాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుత్తా నరసింహారెడ్డి ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో ప్రభుత్వ అరాచకాలను వివరిస్తూ పెరిగిన నిత్యావసర ధరలు, గ్యాస్, డీజిల్, విద్యుత్తు, బస్ ఛార్జీలు ఇలా ప్రతి దానిపై బాదుడు గురించి వివరించారు. తెదేపా ప్రభుత్వం వస్తే భవిష్యత్తుకు గ్యారెంటీని తెలిపారు. చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో వల్ల మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణమని, అర్హులైన వారికి ఏడాదికి 3 సిలిండర్లు ఉచితమని, నిరుద్యోగ భృతి పథకాల మేనిఫెస్టోను వివరించారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపించాలని చంద్రబాబునాయుడు సీఎం అయితేనే భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కిశోర్‌రెడ్డి, చంద్ర ఓబుల్‌రెడ్డి, అన్నమయ్య రాజగోపాల్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, రాజారెడ్డి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేలు జరగాలంటే తిరిగి వైసిపికే పట్టం కట్టండి

**ఎమ్మెలే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి**



ప్రొద్దుటూరు, జులై 10, ప్రభాతవార్త:

రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు ఏకమైనా 2024 సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు తిరిగి పట్టం కట్టేది వైసీపీకే నాని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని 17వ వార్డు కౌన్సిలర్ చింతకుంట సరితా రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు తిరిగి మేలు జరగాలంటే మళ్ళీ వైసీపీ ప్రభుత్వానికి పట్టం కడతారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు ఏకమై వైసీపీని గద్దె దింపుతాం అని ప్రగల్బాలు పలుకుతున్నారని ఎవరు ఏమి చేసినా ప్రజలు వైసిపి వైపే ఉన్నారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అండగా నిలుస్తారని జోష్యం చెప్పారు. రాష్ట్రం లోని పేద కుటుంబాలకు ఆర్థిక భరోసాలు కల్పిస్తూ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలా పార దర్శక పాలన అందించిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుం దని పేర్కొన్నారు. ధ్రువీకరణ పత్రాలు మంజూరు అయ్యే పరిస్థితి లేదని ప్రస్తుతం ఒకరోజులో సమస్యకు పరిష్కారం చూపుతున్నా మన్నారు కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు మున్సిపల్ కమిషనర్ పివి రమణయ్య, రాయలసీమ పోలీసు కంప్లైంట్ అథారిటీ సభ్యులు కాకర్ల నాగశేషారెడ్డి , సగర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఉప్పర మురళి మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## 13న కేంద్రమంత్రి నితిన్‌గడ్కారి మదనపల్లెకు రాక

మదనపల్లె, జులై 10 ప్రభాతవార్త :

కేంద్ర మంత్రి నితిన్ గడ్కారి ఈనెల 13న మదనపల్లెకు రానున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. 12న కేంద్రమంత్రి తిరుపతికి విచ్చేసి తిరుమలకు వెళ్ళి శ్రీవారి దర్శనార్థం తిరుచానూరు అమ్మవారి దర్శనానికి వెళ్ళనున్నట్లు తెలిపారు. 13న తిరుపతి నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో బిటి కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకొంటారు. అటునుంచి నక్కల దిన్నె సమీపంలోని సత్సంగ్ స్కూల్‌లో నూతనంగా నిర్మించిన ఆసుపత్రిని ప్రారంభించనున్నారు. ఇప్పటికే మూడు రోజుల క్రితం అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ పరమాన్ అహమ్మద్, మదనపల్లె ఆర్డీఓ ఎంఎస్.మురళి, డిఎస్పి కేశప్పలు హెలిప్యాడ్, సత్సంగ్ స్కూల్‌ను పరిశీలించారు. కేంద్రమంత్రి పర్యటన సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు డిఎస్పి కేశప్ప తెలిపారు.

## వినయ్‌కుమార్ చేస్తున్న ఉత్తమ సేవలకు వరించిన పురస్కారం



రాయచోటి టౌన్, జులై 10ప్రభాతవార్త:

ఉత్తమ సేవలతో ప్రజల్లోకి గుర్తింపు పొందిన రాయచోటి యువకుడు వీరబల్లి వినయ్‌కుమార్‌కు అరుదైన గౌరవం లభించింది. వినయ్‌కుమార్ సేవలకు గాను పంచరామలింగేశ్వర పురస్కారం, ఉత్తమ సేవ పురస్కారంను సోమవారం బీమవరంలోని ప్రముఖ ఆలయమైనటువంటి గునుపుడి సోమరామ ఆలయం నందు శ్రీ వాగ్దేవి వ్యాద సంగీత కళా నృత్య సాంస్కృతిక సంస్థ వారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రముఖులు కళారత్న భారతి, ప్రపంచ కూచిపూడి డే సృష్టికర్త డాక్టర్ భావన, ఆలయ ఛైర్మెన్ విజయలక్ష్మి, ఘంటశాల వవన్‌కుమార్, ఆలయ ఈవో సురేష్‌నాయుడు, యువనాయకుడు రవితేజ చేతుల మీదుగా పురస్కారం వినయ్‌కుమార్ అందుకున్నారు. వినయ్‌కుమార్ విద్యార్థి దశ నుంచే పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. సేవలను గుర్తింపు పొంది అతి చిన్న వయస్సులోనే పురస్కారాలు అందుకోవడం పట్ల వినయ్‌కుమార్‌ని పలువురు ప్రముఖులు అభినందించారు. భవిష్యత్‌లో విద్యార్థులకు, యువతకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆకాంక్షించారు.

## పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మ దగ్ధం



పీలేరు, జులై 10 ప్రభాతవార్త:

రాష్ట్రంలో వలంటీర్లు ప్రజలకు చేసిన సేవలను గుర్తించక పవన్‌కళ్యాణ వలంటీర్లపై చేసిన అణుచిత వ్యాఖ్యలకు నిరసన స్థానిక ఎల్‌బీఎస్ రోడ్డులో పంచాయతీ కార్యాలయం ఎదురుగా సర్పంచి హబీబ్‌బాషా, వైసీపీ నాయకులతో కలిసి వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు పవన్‌కళ్యాన్ దిష్టిబొమ్మను దగ్గం చేసిన నిరసన తెలిపారు.



ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికి అనంతరం సి.ఎం.కు ప్రభుత్వ, ప్రైవేట్ సమస్యలపై వినతి పత్రం అందించారు. సి.ఎం. సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

- కడప, ప్రభాతవార్త :

## పోస్టల్‌శాఖ పథకాలను ప్రజలకు చేరువచేయాలి

**పోస్టల్ సూపర్‌డెంట్**



రాజుపాళెం, జూలై10,ప్రభాతవార్త

కేంద్రప్రభుత్వం పోస్టల్ శాఖ ద్వారా ప్రజలకు ఎంతో ప్రయోజనకర పథకాలు అందుబాటులోకి తీసుకొచ్చినది,వాటిని ప్రజలకు చేరువచేయాలని ప్రొద్దుటూరు డివిజనల్ పోస్టల్‌సూపర్‌డెంట్ అధికారి జి.కిరణ్ తెలిపారు.మండల పరిధిలోని కొర్రపాడు సబ్‌పోస్టాఫీసు పరిదిలోని టంగుటూరు బ్రాంచ్ పోస్టాఫీసును సోమవారం పోస్టల్ సూపర్‌డెంట్ తనిఖీ చేశారు. అనంతరం కొర్రపాడులోని సబ్‌పోస్టాఫీసులో సబ్ పోస్టుమాస్టర్ సునీల్‌కుమార్ ఆద్వర్యంలో అన్నిగ్రామాల బ్రాంచిపోస్టల్ అధికారులతో పోస్టల్‌సూపర్‌డెంట్ అధికారి సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో లాభాలు కల్గిన పోస్టల్‌శాఖ భీమా పథకం,రూరల్ భీమా పథకం నేడు ప్రజలకు చాలా అసవరం దీంతోపాటు మహిళలకు మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ పథకంలో అధిక వడ్డీరేటును అందిస్తున్నదని దీనిని ప్రజలోకి తీసుకెళ్ళి పోస్టల్‌శాఖ అందించు సేవలను ప్రజలకు చేరువచేసి వారికి నమ్మకంతో కూడిన లాభాలు అందించాలని తెలిపారు.కేంద్రప్రభుత్వ రంగంలోని పోస్టాఫీసు సేవలు అంటే నగదు బదిలీలు, నగదుపొదుపు, పిక్స్‌డు డిపాజిట్స్, భీమా వంటి అనేకరకాల పథకాలతో పాటు పోస్టల్‌బ్యాంకింగ్‌వ్యవస్థ నమ్మకం భద్రతో కూడిన పథకాలను పోస్టల్‌శాఖలోని ప్రతి ఒక్కరు కృషిచేసి ప్రజలకు చేరువచేయటం వలన మంచిప్రయోజనం కల్పించటంతోపాటు భద్రతలేని పలు రకాల వ్యవస్థలలో సొమ్మును పెటుబడులుపెట్టి నష్టపోకుండా చూడవచ్చన్నారు. ఈకార్యక్రమంలో స్టేనోగ్రాఫర్ చినబాబు,బిపిఎంలు తదితరులు పాల్గొన్నారు.

## చాందిని బండ్లతో మొక్కులు తీర్చుకున్న భక్తులు



శ్రీయల్లమ్మ దేవతకు పట్టువస్త్రాలను సమర్పిస్తున్న ఆలయ ధర్మకర్త రెడ్డివారి అశోక్‌కుమార్‌రెడ్డి దంపతులు

కలికిరి, జులై 10 ప్రభాతవార్త:

కలికిరి గ్రామం శ్రీయల్లమ్మ దేవత ఆలయ ధర్మకర్త రెడ్డివారి అశోక్ కుమార్‌రెడ్డి, సర్పంచి రెడ్డివారి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, రెడ్డివారి వెంకటరెడ్డి, రెడ్డివారి మధుసూదనరెడ్డిల ఆధ్వర్యంలో సోమవారం శ్రీయల్లమ్మ దేవత జారతలో లంకా దహనం, పుష్పపల్లకి, కార్యక్రమాలను నిర్వహించారు. ఆదివారం రాత్రి విద్యుత్ దీపాల అలంకరణలతో చాందిని బండ్లుతో భక్తులు మొక్కుబడుదారులు శ్రీయల్లమ్మ దేవత ఆలయంను దర్శించుకుని బోణాలు పొట్టేళ్లును బలి దానంగా ఇచ్చారు. అంతేకాకుండా శ్రీయల్లమ్మ దేవత కోరుకున్న వారికి కొంగు బంగారాన్ని ఇస్తుందనే నానుడితో వేలాదిమంది భక్తులు, ప్రజలు అమ్మవారిని సర్వదర్శనం చేసుకున్నారు. భక్తులు ప్రజలు కలిసి అమ్మవారిని పూలతేరుపై పురవీధులలో ఊరేగింపు చేశారు. ఈకార్యక్రమంలో రెడ్డివారి సురేంద్రరెడ్డి, యోగేష్‌రెడ్డి, వరుణ్‌కుమార్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్ర



భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్రలో పాల్గొన్న తెదేపా జాతీయనేత నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి తదితరులు

వాల్మీకిపురం, జూలై 10ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ అభివద్ది చెందాలన్న యువతకు ఉపాధి రావాలన్నా, ఏపీకి ఇక భవిష్యత్తు చంద్రబాబేనని తెదేపా జాతీయ కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. తెదేపా అధిష్టానం పిలుపు మేరకు సోమవారం పట్టణ శివారు ప్రాంతంలోని భోగంపల్లె మినీ రిజర్వాయర్ నుంచి వాల్మీకిపురం, తరిగొండ, మీదుగా గుర్రంకొండకు భవిష్యత్తుకు గ్యారెంటీ రథయాత్ర కార్యక్రమం నల్లారి కిశోర్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి కిశోర్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తమన్న సీఎంగా ఉన్న హయాంలో రూ.కోట్లు నిధులు వెచ్చించి సబ్‌జైలు,మోడ్రన్ అగ్నిమాపక కేంద్రాల నిర్మాణం చేపట్టామని ఇవి 10 శాతమే అసంపూర్తిగా ఉన్నాయన్నారు. ఈప్రాంత ప్రజాప్రతినిధులు దశాబ్ద కాలంగా అధికారంలో ఉన్నప్పటికి వీటిని ప్రారంభించక పోవడం చూస్తే వారికి ఈప్రాంత అభివద్దిపై ఎంత మాత్రం శ్రద్ద ఉందో అర్థం అవుతుందన్నారు. ఈసందర్భంగా చల్లా బాబుతో కలిసి సబ్‌జైలు, అగ్నిమాపక కేంద్రాల వద్ద సెల్ఫీలు తీసుకుని చాలెంజ్ చేశారు. రూ.6కోట్లు నిధులు వెచ్చించి వాల్మీకిపురం పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు మాఅన్న హయాంలో తాగు నీటి శుద్ది పథకాన్ని ప్రారంభించామని ప్రస్తుత మాపథకం మూలన పడిపోయిన పట్టించుకునే వారే లేరన్నారు. వాల్మీకిపురంతో పాటు నియోజకవర్గంలో తాగు నీటి పథకాలు, రోడ్లు వేశామని ప్రస్తుత వైకాపా హయాంలో ఏం అభివద్ది సాధించారో చెప్పాలని ఆయన డిమాండు చేశారు. అనంతరం పాదయాత్ర రైల్వేస్టేషన్, గాంధీ బస్టాండు, ఎల్ ఆర్ వీధి , ఆర్టీసీ బస్టాండు, తరిగొండ ఆర్చి, బైపాస్ రోడ్డు వరకు సాగింది. తదుపరి బస్సుపై రథయాత్ర తరిగొండకు చేరుకుంది. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే షాజహాన్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కంభం నిరంజన్‌రెడ్డి, నాయకులు చెంగల్‌రాయుడు, ప్రసాద్‌రెడ్డి శ్రీరామ్ చిన్నబాబు, శ్రీనివాసులురెడ్డి, దొరస్వామినాయుడు, కష్ణారెడ్డి, మల్లికార్జునరెడ్డి, గాంధీపేట రమణ, కేకే, పీవీ సయ్యద్‌బాషా, రాజేంద్ర ఆచారి, ఆనంద, డిష్ బ్రదర్స్, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంకు ఘన స్వాగతం



కమలాపురం, జులై 10, ప్రభాతవార్త:

కడప జిల్లా కొప్పర్తిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభోత్సవం చేయడానికి వచ్చిన ఏపీ సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి సోమవారం ఘన స్వాగతం పలికారు. ప్రభుత్వ పారిశ్రామిక సలహాదారుడు రాజోలివీరారెడ్డి, ఎమ్మెల్యే తనయుడు సి.కె.దిన్నె జడ్పీటీసీ నరేన్ రామాంజులరెడ్డిలు పాల్గొన్నారు.